జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 20 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 43 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:03 AM , సూర్యాస్తమయం : 06:34 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

### బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు

భువనేశ్వర్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు.

మిగతా1 2లో..

## వివాహేతర సంబంధం నేరం కాదు..

### ఢిల్లీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): వివాహేతర సంబంధాన్ని నేరంగా చూడాల్సిన అవసరం లేదని, అది నైతికతకు సంబంధించిన అంశమంటూ గతంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఉదహరిస్తూ ఓ వ్యక్తి భార్య ప్రియుడికి ఢిల్లీ హైకోర్టు విముక్తి

మిగతా 2లో..

# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ

- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్
- జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ బిజీ బిజీ..
- తెలంగాణకు భారీ పెట్టుబడుల వరద

మూసీ నది ప్రక్షాళనను కొంతమంది అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్నారని, కేవలం కాలుష్యం వల్లే దేశ రాజధాని స్తంభించిపోయే పరిస్థితి ఉందని, ఆ పరిస్థితులను చూసైనా మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆ పరిస్థితులు మనకు ఎదురుకాకుండా ఉండేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జపాన్ రాజధాని టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన భారత్ -జపాన్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ రోడ్‌షోలో.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను

మిగతా 2లో..



# చెరగని.. రక్తపు మరక

## ఇంద్రవెల్లి ఘటనకు 44 ఏళ్లు

- నిర్బంధం నుండి స్వేచ్ఛలోకి..
- నేడే ఇంద్రవెల్లి సంస్మరణ దినోత్సవం
- అధికారికంగా సంస్మరణ సభ నిర్వహణ
- హాజరుకానున్న మంత్రి సీతక్క

### ఇంద్రవెల్లి ఘటనా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి): ఇంద్రవెల్లి సమీపంలో పీపుల్స్ వార్ అనుభంద సంస్థ అయిన గిరిజన రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అమరుల స్తూపం నిర్మించారు. ఈ స్థూపం వద్ద ఏ టా ఏప్రిల్ 20 న ఆదివాసి గిరి జనులు అమర వీరులకు నివా ళులు అర్పిస్తున్నారు. ఇది అన వాయితీగా వస్తుంది. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మ రణ దినోత్సవం, సభ అధికారి కంగా నిర్వహిస్తామని అప్పట్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పిన మాటలు ఆచరణలో సాధ్యం కాలేదు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా అమరవీరులకు నివా ళు లర్పించేందుకు పలు ఆంక్ష లు విధించారు. పరిమితి సం ఖ్యలోనే పోలీసులు అనుమ తులు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య పలు ఆంక్ష లు విధిస్తూ అమరులకు నివా ళులర్పించేందుకు అనుమ తించారు. భారీ ర్యాలీలు, సభ లు సమావేశాలు నిర్వహించ రాదను పోలీసులు అప్పట్లో హెచ్చరికలు జారీ చేసేవారు. మరోవైపు ఇంద్రవెల్లి అమరవీ రులకు నివాళులర్పించేందుకు అదిలాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఆదివాసి సంఘాలనేతలు, ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎ త్తున ఈ ఇంద్రవెల్లి వస్తారు. అయితే మావోయిస్టు కదలిక లు ఉంటాయని గతంలో పోలీ సులు సభలకు అనుమతులు ని రాకరించేవారు.

### నేడు స్వేచ్ఛగా ..

గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి తా ము అధికారంలోకి వస్తే ఇంద్ర వెల్లి లో సంస్మరణ సభకు అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు అమర వీరుల స్థూపాన్ని సైతం పర్యా టక కేంద్రంగా తీర్చిదిద్ది, స్మృతి వనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఈసారి ఇంద్రవెల్లిలో అమరులకు నివాళుల ర్పిం చేందుకు స్వేచ్ఛ కల్పించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల తర్వాత స్వేచ్ఛ లభించింది. ఇక్కడ సభ నిర్వ హించేందుకు స్వేచ్ఛ కల్పించా రు. ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద స్మారక చిహ్నం ఏర్పాటుకు స్మృతి ఏర్పాటుకు కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు ప్రారంభిం చారు. అవి ప్రస్తుతం కొనసాగు తూనే ఉన్నాయి. అయితే నేడు అక్కడ అధికారికంగా సభ నిర్వహించేందుకు ప్రభు త్వం అనుమతించింది.

మిగతా 2లో..



భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం...మావ నాటే మావ రాజ్ ( మా ఊళ్ళో మాదే రాజ్యం) అనే నినాదంతో ఆదివాసి గిరిజన రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కు దిగారు. ఈ ఆందోళన కార్యక్రమానికి రూపకల్పన చేసేందుకు ఆదివాసి గిరిజనులు ఇంద్రవెల్లి లో పెద్ద ఎత్తున తరలి వచ్చి సమావేశం అయ్యారు. ఈ సమావేశం కొరకు అధికారులు అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి చివరి క్షణంలో రద్దు చేశారు. ఈ సమావేశం అనుమతి రద్దు అయినట్లు తెలియక వేలాది మంది ఆదివాసి గిరిజ ను లు ఎప్రిల్ 20,1981 న ఇంద్రవెల్లి లో బహిరంగా సభ నిర్వహించారు. ఎలాంటి సభలు సమావేశాలు జరుపేందు కు అనుమతి లేదని, ఎక్కడి వారు అక్కడికి వెళ్లి పోవాలని పోలీసులు హెచ్చరించారు. అంతే కాదు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను కూడా మోహరించారు. అయినా సభ ఏర్పాట్లు జరుగుతున్న సమ యంలోనే ఒక గిరిజన మహిళ తో ఒక పోలీసు కానిస్టేబుల్ తో మాటా మాటా పెరిగి ఆమె పై చెయ్యి చేసుకున్నాడు. దీంతో ఆ మహిళ తిరిగబడి తన దగ్గ ర ఉన్న పంట కొడవలితో పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేసింది దీంతో ఆ పోలీసు కానిస్టేబుల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఒక్కసారిగా రెచ్చి పోయి న పోలీసులు సభ కు హాజరైన ఆదివాసి గిరిజనుల పై తుపాకీ గుళ్ళ వర్షం కురిపించారు. విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందలాది మంది గిరిజనులు నేలకొరి గారు. అనేక మంది గిరిజనులు తమ ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది ఆదివాసి గిరిజ నులు గాయపడ్డారు. చెట్టు కొక రు పుట్టకొకరు చెల్లాచెదురై పోయారు. అధికారికంగా మాత్రం కేవలం ఈ కాల్పుల్లో 13, మంది మాత్రమే మృతి చెందారని ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతిఏటా ఎప్రిల్ 20 న ఇంద్రవెల్లి లో అమర వీరుల సంస్మ రణ సభ నిర్వహిస్తూ వస్తున్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

- ఏపీ ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు
- విలువైన ప్రభుత్వ భూముల స్వాధీనం!
- నార్నే ఎస్టేట్స్ స్థలం స్వాధీనం
- ఇంజాపూర్‌లో ఐస్ క్రీమ్ కంపెనీ కూల్చివేత
- వసంత ప్రాజెక్టు స్థలం స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం

మిగతా 2లో..



## జేఈఈ మెయిన్స్ పరీక్షలో గురుకుల విద్యార్థుల హవా

### అడ్వాన్స్‌కు అర్హత సాధించిన 525మంది విద్యార్థులు

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులు జేఈఈ ఫలితాల్లో తమ సత్తా చాటారు. జేఈఈ మెయిన్స్ 2025లో గురుకులాలకు చెందిన 525 మంది విద్యార్థులు 61 పర్సెంటైల్ కంటే అధికంగా మార్కులు సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించారని గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి వెల్లడించారు. గురుకుల

మిగతా 12లో..

## ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు వెల్లడిస్తారని విద్యాశాఖ తెలిపింది. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. మొదటగా ఏప్రిల్ 20వ తేదీన పరీక్ష ఫలితాలు విడుదల చేస్తారు అన్నారు. అయితే కొన్ని కారణాల నేపథ్యంలో

మిగతా 12లో..

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

- ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ
- కొనుగోలుపై కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్





హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు-చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ

మిగతా 2లో..

## గాజాపై బాంబుదాడి

### 70మంది పాలస్తీనియన్ల మృతి

గాజా,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మరోసారి బాంబుదాడికి పాల్పడింది. శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని ఓల్డ్ సిటీ తుఫాతో సహా పలు ప్రదేశాల్లో ఇళ్లపైనా, సహాయక శిబిరాలపైనా బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇజ్రాయిల్ పాల్పడుతున్న వరుస దాడులవల్ల పాలస్తీనా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. తక్షణమే గాజా ప్రజలకు ఆహారం అవసరం అని.. తక్షణమే వారికి ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార కార్యక్రమం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. కాగా, ఇజ్రాయిల్ బాంబు దాడుల వల్ల పాలస్తీనా ప్రజలు మానసికంగా ఎంతో కుంగిపోయారు. ఇజ్రాయిల్ దిగ్బంధనం వల్ల ప్రజలు వారి పిల్లలకు కనీసం ఆహారం కూడా పెట్టు-కోలేని దీనావస్థలో ఉన్నారని గాజాలోని మీడియా ప్రతిధి తెలిపారు.



# సంపాదకీయం

## బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవలం రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷-ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షిదాబాద్, మాల్దా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ-వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షిదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షిదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# చెరగని.. రక్తపు మరక

మొదటిపేజీ తరువాయి..



నేడు ఇంద్రవెల్లిలో అమరవీరుల స్తూ పం వద్ద సంస్కరణ సభ నిర్వ హిం చనున్నారు. అందుకు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచా ర్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరు కానున్నారు. అంతేకాకుండా గతంలో ఇంద్ర వెల్లి ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున దాదాపు 15 మంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేశా రు. నేడు స్వేచ్ఛగా ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించేందుకు ప్రభుత్వం వీలు కల్పించడంతో ఆదివాసి గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజనలు, ఇతర సం ఘాల నాయకులు, కార్మిక కర్ష క సంఘాలు కూడా పెద్ద ఎత్తు న తరలి వచ్చి నివాళులర్పిం చేందుకు ఏర్పాట్లు సాగుతు న్నాయి. ఇదివరకే జిల్లా అధి కారులు ఇక్కడ జరుగుతున్న పనులను పలుసార్లు పర్యవే క్షించారు. మావోయిస్టుల ప్రా బల్యం పూర్తిగా తగ్గిపోవడం వల్ల జిల్లాలో ని ఇంద్రవెల్లి సభ కు అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ పో లీసులు ఒకవైపు నిఘా ఏర్పా ట్లు సైతం చేశారు. ఈ అమర వీరుల స్తూపం వద్ద జరిగే స్మార క సభ పై పోలీసుల డేగ కన్ను వేశారు.



# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ అధికార బృందం జపాన్ పారిశ్రామిక వేత్తలకు వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు. నిన్న 11 వేల 62 కోట్ల పెట్టుబడులకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. ఎన్ టీటీ డేటా, నెయిసా జాయింట్ గా 10 వేల 500 కోట్లు, తొషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ. 10 వేల 500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఎంవోయూ కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బాజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ షరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడుల ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు ఇన్వెస్ట్‌మెంట్స్ ను ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హెూల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25 వేల జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్నది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్ ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా ఉండనుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది.టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా.. ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో లక్షా 93 వేల మంది ఉద్యోగులతో.. ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్‌ఎస్‌ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది. తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అగ్రిమెంట్ ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది.వీటితోపాటు పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతోపాటు ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ.. ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనున్నది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

మొదటిపేజీ తరువాయి..

బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

## వివాహేతర సంబంధం నేరం కాదు..

మొదటిపేజీ తరువాయి..

కలిగించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందని, ఓ హెూటల్‌లో వారిద్దరూ శారీరకంగా దగ్గరయ్యారని మహిళ భర్త ఆరోపిస్తూ కోర్టుకెక్కాడు. ఈ కేసులో మేజిస్ట్రేట్ కోర్టు ప్రియుడిని విడిచిపెట్టేసింది. దీంతో బాధిత భర్త సెషన్స్ కోర్టును ఆశ్రయించాడు. వాదనలు విన్న కోర్టు ప్రియుడికి సమన్లు పంపింది. దీనిని అతడు ఢిల్లీ హైకోర్టులో సవాలు చేశాడు. అక్కడ కూడా అతడికి అనుకూలంగానే తీర్పు వచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యను భర్త ఆస్తిగా పరిగణించే మహాభారత కాలం నాటి భావజాలానికి కాలం చెల్లిందని పేర్కొంది. వివాహేతర సంబంధం నేరమంటూ ఐపీసీ 497 సెక్షన్ ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగబద్ధం కాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ ఉటంకించారు. వివాహేతర సంబంధం నైతికతకు సంబంధించిన అంశమని, దానిని నేరంగా చూడటం సరికాదని స్పష్టం చేస్తూ భార్య ప్రియుడికి ఈ కేసు నుంచి విముక్తి కల్పించారు.

# మరోమారు హైడ్రా దూకుడు

మొదటిపేజీ తరువాయి..

చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాథుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత ఖరీదైన ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేసిన వారు ఎంత పెద్దలైనా వదిలి పెట్టలేదు. మూడు ప్రాంతాల్లో నిర్వహించిన కూల్చివేతల్లో దాదాపు ఆరు వేల కోట్ల రూపాయల విలువైన భూముల్ని స్వాధీనం చేసుకుంది. ఆయా భూముల్ని హైడ్రా బోర్డులు కూడా పాతారు. హఫీజ్ పేటలో ఉన్న 17 ఎకరాలను టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని హైడ్రా గుర్తించింది. ఆక్రమణలు తొలగించి బోర్డు ప టట్టారు. ఈ పదిహేడు ఎకరాల విలువ రెండు వేల కోట్లకుపైగా ఉటుందని అంచనా. 2005లోనే తాము ఈ భూమిని కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. ఈ ల్యాండ్ పై ఎలాంటి అభ్యంతరాలు లేవని రంగారెడ్డి కలెక్టర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చినట్లుగా కృష్ణప్రసాద్ చెబుతున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాత్రం హాఫీజ్ పేట సర్వేనెంబర్ 79/1 పూర్తి అక్రమం అని చెబుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

మొదటిపేజీ తరువాయి..

ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.




## గుజరాత్‌లో బీజేపీని ఓడించి తీరుతాం

అహ్మదాబాద్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థస్థైర్యం కోల్పోయినట్లు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

## జర్మనీలో ఉపాధి అవకాశాల కొరకు దరఖాస్తుల స్వీకరణ:రవికృష్ణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్) ద్వారా ట్రిపుల్ విన్ ప్రాజెక్టు క్రింద అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ నియామకం లక్ష్యంగా జర్మన్ ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ, జర్మన్ ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ సమన్వయంతో జర్మనీలో ఉపాధి అవకాశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఉపాధి శిక్షణ శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని గుర్తింపు పొందిన కళాశాలల నుండి జి.ఎన్.ఎం,బి.ఎస్ సి. నర్సింగ్ చేసి 21-38 సం.ల వయస్సు, ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో పాటు జి.ఎన్.ఎం. అభ్యర్థులకు కనీసం 3 సం.ల అనుభవం ఉండాలని, వృద్ధుల సంరక్షణ, పాలియేటివ్ కేర్ (హోమ్ మేకర్, నర్సింగ్ హోమ్) లో నర్సింగ్ అనుభవం, విధులలో పని చేయడం ఇన్-పేషెంట్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంటెన్సివ్ కేర్,ఇంటర్మీడియట్ కేర్ యూనిట్, జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్, కార్డియాలజీ, వార్డు, జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు, నియోనాటాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్ ఓ.టి. సైకియాట్రి వంటి విభాగాలలో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలని, గత 6 నెలలలో పొందిన బి1 సర్టిఫికెట్ కలిగిన జర్మన్ భాష నైపుణ్యత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో బి1 స్థాయి వరకు జర్మన్ నేర్చుకునే అవకాశం ఉంటుందని, జర్మన్ యజమానితో విజయవంతంగా నియామకం పొందిన తరువాత, వారు రిజిస్టర్డ్ గా గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్మనీలోని ఆసుపత్రులలో నర్సింగ్ సహాయకులుగా పని చేస్తారని, ఆకర్షణీయమైన వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9440051581, 9440048500, 9440052081 సంప్రదించాలని, తమ రెస్యూమ్ను ఈ నెల 25వ తేదీలోగా %M*J°_BĐ¥J]N›*^]B2025³M°_]›.;[°% కు ఈమెయిల్ చేయాలని, అదనపు సమాచారం కొరకు ఆన్ లైన్ %^^^.¥[°;[°.¥*›_BM_B_.M[F.]B% వెబ్ సైట్ ని సందర్శించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## టీబీ వ్యాధి నివారణకు జాగ్రత్తలు వహించాలి

**- గోడ ప్రతులు ఆవిష్కరించిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**



**నిర్మల్ బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** క్షయ (టీబి) వ్యాధి నివారణకు జాగ్రత్తలు పాటించాలని వ్యాధి సోకిన వాల్లు అప్రమత్తంగా ఉండి వైద్యుల సలహాలు తీసుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ సిబ్బందితో కలిసి టీబి ముక్త భారత్ కు సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.టీబీ వ్యాధి ఓ అంటూ వ్యాధి అని,ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తేనే ఈ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు.ప్రభుత్వాలు వ్యాధి సోకిన వారికి 1వెయ్యి రూపాయలు,ఉచిత నిత్యవసర సరుకులు, గిరిజనులు ఉంటే అదనంగా ప్రయాణ ఖర్చుల నిమిత్తం 750 రూపాయలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ వ్యాధి నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, టీబీ సూపర్వైజర్ వెంకటేశ్వర్, మాజీ సర్పంచ్ తిరుపతి,సిబ్బంది సుదర్శన్, అంబారావు,వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు రాధాబాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఐదో వార్డ్ గంగపుత్ర కాలనీ ఇంటి స్థలాల సమస్యలు తీర్చా

**- వినతిపత్రం కమిషనర్‌కు అందజేసిన కాలనీవాసులు**



**నిర్మల్ బ్యూరో ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో ఐదవ వార్డ్ గంగపుత్ర కాలనీ లో గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాల యొక్క ఇంటి నెంబర్లు ఆన్లైన్లో లోంచి తొలగించడం వల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని శనివారం ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ కు వినతి పత్రం కాలనీవాసులు సమర్పించారు స్థలాలు రిజిస్ట్రేషన్ కావడం లేదని ఆ స్థలాలకు గతంలో మున్సిపల్ ఏర్పడక ముందు మున్సిపల్ ఏర్పడిన తరువాత ఇంటి నెంబర్ పైన తీసుకున్న ఇంటి పన్ను రసీదు ఆధారంగా ఆ ఇంటి నెంబర్ లను ఆన్లైన్లో నమోదు చేసి మా కాలనీ సమస్యను తీర్చలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో గడ్డమిది రవి గడ్డి సాయిరాం కాశవేణి ప్రశాంత్ కొండవేణి రాము గడ్డమిది ప్రవీణ్ కాశవేణి ప్రణయ్ గడ్డమిది రాజేశ్వర్ మెంగు ప్రకాష్ గట్టొళ్ళ ప్రతాప్ గడ్డమిది ప్రసాద్ ఐదవ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## నిరుపేదలకు అండగా ఉంటున్న వెడ్మ ఫౌండేషన్‌కు 40వేల విరాళం అందజేత



**నిర్మల్ బ్యూరో ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఏర్పాటుచేసి నిరుపేదలకు, నిస్సాయులకు, విద్యార్థులకు,రైతులకు వెడ్మ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను గుర్తించి జన్నారం మండలం తపాలపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మందపల్లి వెంకటీ తనవంతుగా 40వేల రూపాయల విరాళాన్ని వెడ్మ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోరెంగ అక్షయ్ పటేల్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అక్షయ్ మాట్లాడుతూ.వెడ్మ ఫౌండేషన్ ఎల్లప్పుడూ పేదల కోసం పని చేస్తుందని తెలిపారు అపన్నులను ఆదుకుంటున్న ఫౌండేషన్కు విరాళాలు అందజేయాలన్నారు కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను సందర్శించిన

## కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు



**దండేపల్లి, ప్రజాజ్యోతి :** మండలంలోని ముత్యంపేట గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని శనివారం కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ సందర్శించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రైతులకు సన్న బియ్యానికి ఇస్తామన్నారు, ఇప్పటివరకు ఇవ్వక రైతులను మోసం చేశారని కనీసం ఇప్పుడు వేసంగిలో వేసిన వడ్లు కాంట లలో ఉన్న వడ్లు కొనుగోలు జాప్యం చేయడం వల్ల ఎండ వేడికి వడ్లు పేలాలుగా మారి పాడు అయ్యే ప్రమాదం ఉందన్నారు, అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, కొనుగోలు కేంద్రాలలో కనీసం టర్పాలిన్ సప్లై కూడా చేయలేదన్నారు. రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం సుతీల్ దారానికి, దబ్బనం , హమాలి ఖర్చుల కోసం, డబ్బులు అందజేస్తూ ఉందన్నారు, ఈ డబ్బులు ఎక్కడ పోతున్నాయో పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు, అధికార పార్టీ నాయకులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కయి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు కాంట అయిన తర్వాత రైతులకు రిసిప్ట్ అందజేయాలి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలి, వాటికి కావలసిన డబ్బులు కేంద్ర ప్రభుత్వం అందజేస్తూ ఉంది, కానీ ఎక్కడ కూడా ఏర్పాట్లు సరిగ్గా లేవు, వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వేంకటేశ్వర్ గౌడ్, ఫార్మర్ స్కీమ్స్ ఇంప్లిమెంటేషన్ రాష్ట్ర కన్వీనర్ తమ్మునిడి శ్రీనివాస్, మంచిర్యాల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రమణ రావు, ఎస్సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొండ నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తగరపు గంగన్న, బీజేపీ నాయకులు వేముల రాజగురువయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఇంద్రవెల్లి అమర వీరుల సంస్మరణ సభకు

## ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేశాం

**ఏర్పాట్లను పరిశీలించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లిఅమర వీరుల సంస్మరణ సభకు ప్రభుత్వం తరుపున అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం 44 సంవత్సరాల తర్వాత అమర వీరుల సంస్మరణ సభను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క రానున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమర వీరుల కుటుంబాలకు ఇప్పటికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చామన్నారు.

ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క చేతుల మీదుగా కొంతమంది అమర వీరుల కుటుంబాలకు 10 లక్షల లోన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు, మేధావులు ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రగల్ జెండా కమిటి సభ్యులు, ఆదివాసీ సంఘాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసంగి పంట కొనుగోలు రైతులకు ఇబ్బందులు కలగదు

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర పౌరసరాఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**





**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** వేసంగి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తిచేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరిట రైతులకు ఎటువంటి కోతలు పెట్టవద్దని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు అధికారులందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను మంత్రికి కలెక్టర్ తెలియజేశారు. నిర్ణీత సమయానికి జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇటువంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలును నిర్వహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్తో పాటు మంచిర్యాల జిల్లా కుమార్ దీపక్, సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు వ్యవస్థలోనే మరో ముందడుగు

**- రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా టీం శివంగితో ముందడుగు**
**- మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలనే ఉద్దేశమే - జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల ధ్యేయం**
**- మహిళ కఠోర శిక్షణ తరువాత మహిళా పోలీసు కమాండాలతో ఏర్పాటు చేసిన**
**- 'టీం శివంగి' మంత్రివర్యులు డా.దనసరి అనసూయసీతక్కచే ప్రారంభం**



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పోలీసుల వ్యవస్థలో మహిళలు అన్నింటిలో ముందుండాలి అని ఎస్పీ జానకి షర్మిలకృషి అమోఘం అని రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు నిర్మల్ జిల్లా కేంద్రంలో శివంగి టీం శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి శనివారం సాయంత్రం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో చాటింపు కలిగి ఉన్న పోలీస్ వ్యవస్థలో కూడా భయభ్రాంతులు లేకుండా ప్రజలకు భయభ్రాంతులకు కలక్కుండా వ్యవస్థలో పలు మార్పులు తేవడం శుభసూచకమన్నారు. ఈ మధ్య నిర్మల్ జిల్లా మామడ మండలం చిట్టడవిలో తప్పిపోయిన నలుగురి తునికాకు తెంపే కూలి మహిళలని వెతికి పట్టుకోవటంలో వీరు పడ్డ శ్రమ అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల వివరిస్తూ రాష్ట్రం అన్ని జిల్లాల్లో కూడా ఇలాగే శివాంగి టీం లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. శిక్షణను కష్టం అనుకోకుండా ఇష్టం తో చేయాలని సూచించారు. ఇప్పటివరకు మన రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేనటువంటి కని విని ఎరుగని రీతిలో ఒక సరికొత్త ఆలోచనకు పునాది వేసి మహిళలు ఎక్కడ కూడా తక్కువ కాకూడదు అనే సదుద్దేశంతో, పురుషులతో పాటు సమానంగా సెలెక్టెడ్ ఉమెన్స్ కి 45 రోజుల కఠోర శిక్షణను అందించడం జరిగిందని అన్నారు. శివంగి టీంద్వారా మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలోని త్రివిధ దళాలైనటువంటి ఆర్మీలో స్పెషల్ కమాండో ఫోర్స్ అని నావిలో మార్కోస్ కమాండోస్ అని ఇలా రక రకాలుగా అత్యుత్తమ ఫలితాలు ఇస్తున్నాయని, అలాగే స్పెషల్ కమాండోస్ గా న్సగ్ ఎన్ఎస్జి ల వలే ఎస్పిజి వలె మన రాష్ట్రం లో గ్రేహౌండ్స్ సత్ఫలితాలిస్తుయన్నారు. మన రాష్ట్రం లో ఇప్పటి వరకు ఎక్కడా కూడా మహిళా కమాండస్ అనేవారు లేరన్నారు జిల్లాలో మహిళ కమాండోస్ను టీం శివంగీ గా నామకరణం చేసి కఠోర శిక్షణను ఇచ్చి, వాళ్ళని తెలంగాణ పోలీసులలో అత్యాధునిక ఆయుధాలను వినూత్న రీతిలో తీర్చిదిద్ది కఠోర శ్రమతో శివంగి టీమ్ గా జిల్లాకు పరిచయం చేశామన్నారు. కనబరిచిన ప్రతిభ తో మంచి సత్ఫలితాలను ఇవ్వాలనే ఉద్దేశం తో ఈ టీం ను తయారు చేయడం జరిగిందని, పురుష పోలీసు కానిస్టేబుల్ కు ధీటుగా వీరిని తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు శారీరక దృఢత్వం,రన్నింగ్ రేసులు, వెర్టికల్ రోప్ క్లింబింగ్, మనుగడ పద్ధతులు, యుద్ధ తంత్ర కళ యందు పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల శిక్షణ తో పాటు అన్ని రకముల వెపన్ ట్రైనింగ్, ముఖ్యంగా అధునాతన టెక్నాలజీ తో కూడిన వెపన్ లను ఉపయోగించి ఫైరింగ్ నేర్పించడం జరుగుతుందన్నారు వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్ మ్యాప్ లేకుండా నావిగేట్ చేయడం,ఆకస్మిక వ్యూహాలు లక్ష్యసాధన,శత్రువుల కదలికలు అడవి సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడి నీ ఎదుర్కోవడం ఎదురు దాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం వంటివి నేర్పించారు అంతేకాకుండా ఒక్కొక్కరిని ఒక్కో విభాగంలో నిష్ణాతుల్ని చేయడం జరిగిందన్నారు. కొంతమంది యుద్ధ తంత్ర కళ యందు నైపుణ్యం,మరి కొంతమంది ఫీల్ సిగ్నల్స్ నందు ఇంకొంతమంది ఫైరింగ్లొ మరి కొంతమంది నిఘా వ్యవస్థ యందు కఠోర శిక్షణ ఇచ్చి వారిని ఆయా విభాగాల యందు నిష్ణాతులుగా ఒక స్పెషల్ టీంగా తయారు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల వివరించారు ఈ కటోర శిక్షణను మహిళలు ఉపాధిం చుకొని శివంగి టీం అంటే నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేల వ్యవహరించాలని అన్ని విధాల తమ అండదండలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్సీ దండేవిటల్ మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు

## ఖేడేగామ్‌లో పోషణ పక్వాడ



**వాంకిడి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలములోని ఖేడేగామ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ తౌఫీక్ లబ్ధిదారులకు స్థానిక ఆహారపదార్థాలను ఉపయోగించి అను బంధ ఆహార వంటకాలను తయారు చేయడం పైన, పౌష్టికాహారంపై అవగాహనకల్పిస్తూ గర్భిణీ మొదటి రోజు నుండి బేబీ 2 సంవత్సరాలు నిండే వరకు 1000 రోజుల ప్రాముఖ్యత మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రసన్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి. ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ ఇందిరా, రాజకుమారి, వీణా,రత్నమాల, ఉమా,విజయలక్ష్మి, ఏఎన్ఎం సునీత ఆశా వర్కర్ మల్కా బాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ జీసస్




**లక్సెట్టిపేట, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) :** శనివారం సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ పట్టణం లో ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీ పట్టణంలోని బేతేలు దర్శన సంఘం చర్చి నుండి మొదలై ఉత్కూర్ అంబెడ్కర్ చౌక్ మీదుగా పాత బస్టాండ్ నుండి సీఎస్ఐ చర్చి వరకు సాగింది.ఏసుక్రీస్తు పాపుల కొరకు మరణించి పునరుత్తానుడై తిరిగి మూడవ దినము సమాధి గెలిచి లేచి లోకానికి శాంతి మార్గాన్ని చూపుతారని తెలిపారు.ఈ ర్యాలీని పాస్టర్ దుంపలు రత్నయ్య జెండా ఊపి ప్రారంభించగా సీఎస్ఐ పాస్టర్ డేవిడ్ పాల్ ప్రార్థన చేసి ముగించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు బొద్దు రవి జోసెఫ్, సేతు భాస్కర్,కమలాకర్ సీఎస్ఐ సంఘ పెద్దలు నక్క దేవానందం,మామిడి ప్రసాద్,దార జోసెఫ్,బిల్లం మనోహర్ పాల్సన్,తారల్ల విజయ్,యూత్ సభ్యులు,పెద్దలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బావోద్వేగాలపై అదుపు సమాజ ప్రగతికి మలుపు




**దండేపల్లి, ప్రజాజ్యోతి:** భావోద్వేగాలను అదుపు చేసిన వ్యక్తి సమాజ ప్రగతిని మలుపు తిప్పుతారని మోటివేషనల్ స్పీకర్ చిట్ల రాజన్న తెలిపారు. శనివారం స్థానిక పిఎం దండేపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన చెలిమి ఎమోషనల్ వెల్ బీయింగ్ కార్యక్రమంలో భాగంగా 6 నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని సమాజంలో మంచికన్నా చెడుపోకడలు ఎక్కువయ్యాయని విద్యార్థులు భావోద్వేగాలతో భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని కావున వాటిని దూరంగా ఉంచి మంచి క్రమశిక్షణ గల విద్యార్థులుగా భవిష్యత్తును తీర్చిదిద్దుకొని సమాజానికి, కుటుంబానికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా కార్యక్రమం సమన్వయకర్తలుగా ఉపాధ్యాయులు అప్పల మనోహర,పాత రమేష్ వ్యవహరించారు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**లక్షెట్టిపేట,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) :** శనివారం రోజున స్థానిక ఐబి ఆవరణలో లక్షెట్టిపేట మండల కెమిస్ట్,డ్రగ్గిస్ట్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్,కార్యదర్శి తొగరి సుధాకర్ హాజరయ్యారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కొత్త కిరణ్, కార్యదర్శిగా ఆది సతీష్, కోశాధికారిగా జావిద్,గౌరవ అధ్యక్షులుగా షాహిద్ అలీ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షుడు మోటారి చంద్రశేఖర్ మరియు సెక్రటరీ తొగరు సుధాకర్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమాన్యులు లక్ష్మణ్ రాజేష్,కేదారి రమేష్,రవి పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ వల్ల రిజర్వేషన్లకు ముప్పు : కొక్కిరాల సురేఖ






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు హాజీపూర్ మండలంలో చివరిరోజు ర్యాలీ గ్రామం నుండి గడపూర్ గ్రామం వరకు శనివారం ఉదయం కాంగ్రెస్ నాయకులతో కలిసి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ పాదయాత్ర చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మ-ముని, మండల కోఆర్డినేటర్, నాయకులు, మహిళా నాయకురాలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యంగా బడిబాట

– ప్రభుత్వ బడి-అమ్మ ఒడి లాంటిది: ప్రధానోపాధ్యాయులు ఈరన్న గౌడ్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎన్నివిధాలుగా ప్రయోజనం పొందవచ్చో వివరిస్తోంది. సర్కారు బడుల పట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యేలా.. ప్రైవేట్ పాఠశాలలపై మోజును తగ్గించేందుకు విస్తృత ప్రచారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం మురహరిదొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న గౌడ్ ఉపాధ్యాయులతో కలిసి ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా సర్కారు ఏటా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు ఈరన్న గౌడ్ వివరించారు. గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలలకు తీసుకు రావటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేరితే రూ.50 వేల నుంచి రూ. లక్షన్నర వరకు ఖర్చవుతుంది.. ఇప్పుడు ఆదాచేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయండి. మీ డబ్బులు మీ దగ్గరే.. మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర అంటూ ప్రచారం చేస్తున్నారు. ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఆరోగ్య పరీక్షలు, ఉదయం రాగి జావ, మధ్యాహ్న భోజనం వంటి మొదలగు సదుపాయాల గురించి చిన్నపిల్లల తల్లిదండ్రులకు వివరించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించనున్నారు. అంగన్వాడి కేంద్రానికి వెళ్ళి,1వ తరగతికి వచ్చే విద్యార్థుల వివరాలను సేకరించి, వారి ఇంటి ఇంటికి వెళ్ళి వారి తల్లిదండ్రులతో మాట్లాడి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు మంచి పునాదిని వేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న గౌడ్,ఉపాధ్యాయులు యం.ఆర్. అజయ్, ఆకాంక్ష మరియు అంగన్ వాడి టీచర్ జయంతి పాల్గొన్నారు.

## ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా
## ప్రభుత్వం "భూభారతి" నూతన వ్యవస్థను అమలు చేస్తుంది

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల ఏప్రిల్19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.శనివారం ఎర్రవల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం–2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని,భూభారతి చట్టంపై,అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించడంతో పాటు,భూ సంబంధిత వివాదాలను పూర్తిగా నివారించేలా ప్రభుత్వం అనేక కీలక అంశాలను సమన్వయపరిచిన నూతన భూ భారతి ఆర్.ఓ.ఆర్.చట్టాన్ని రూపొందించి అమలు చేస్తున్నదని తెలిపారు.ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఇప్పుడు "భూ భారతి" అనే నూతన వ్యవస్థను అమలు చేస్తోందని తెలిపారు.ఈ చట్టంలో మొత్తం 23 సెక్షన్లు,18 నిబంధనలు ఉండటం ద్వారా భూ పరిపాలన మరింత స్పష్టతతో, శాస్త్రీయంగా అమలవుతుందని వెల్లడించారు.భవిష్యత్‌లో ప్రతి భూమికి ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కల్పించేలా,సర్వే ద్వారా కొలతలు,హద్దులు వంటి సమగ్ర వివరాలతో 'భూధార్' ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూ రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసుకునే అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్ లేదా మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే నిర్వహించి మ్యాప్ సిద్ధం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సాదా బైనామాల పరిష్కారానికి ఈ చట్టం వేగం తీసుకొచ్చిందని,వారసత్వ మ్యూటేషన్ లు గడువులో పూర్తి కావడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తోందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులను సమగ్రంగా అభివృద్ధి



చేయడంతో పాటు,భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు చేపట్టుతున్నామని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ శాస్త్రీయంగా సాగడంతో పాటు, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం కల్పించిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని,గ్రామంలో ఇతర వ్యక్తులకు కూడా ఈ చట్టం గురించి తెలియజేసి,దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీవో శ్రీనివాస రావు,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,పి.ఎ.సి.ఎస్ చైర్మన్ రంగ రెడ్డి,తహసీల్దార్ నరేష్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి–2025 చట్టం రైతులకు భద్రత కల్పిస్తుంది

- రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి







**గద్వాల ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూభారతి 2025 చట్టం రైతులకు భద్రత కల్పిస్తుందని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు.శనివారం భూభారతి చట్టం గురించి ప్రజలకు,రైతులకు అవగాహన కల్పించేందుకు గాను ధరూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు.రాష్ట్రంలో నాలుగు పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి భూభారత చట్టం అవగాహన కల్పించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని తెలిపారు.సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు,సర్వే నంబర్లు,ఎకరాలు తప్పు పడిన గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే1నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు.ఈ చట్టంతో పాటు అవసరమైన సవరణలు చేయడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్ కార్డు లాగా భూదార్ కార్డులను ఇస్తామని మంత్రి తెలిపారు.26 వేల సాదా బైనామ దరఖాస్తులు పరిష్కరిస్తామని అన్నారు.ఈ చట్టం ద్వారా ప్రభుత్వ,అటవీ, ప్రైవేట్ భూములకు గుర్తింపు తెచ్చి భద్రపరుస్తామని తెలిపారు.అధికారులు మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉగాది నుండి సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.500 రూపాయల గ్యాస్ సబ్సిడీ అలాగే సన్నధాన్యానికి 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం మాదేనని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పుతున్నట్లు, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడానికి ప్రభుత్వం ముందుకు పోతున్నదని మంత్రి తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి పేదలకు రైతులకు సేవలించాలని కోరారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, రైతుల సమస్యలు తొలగించుటకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని భూమి భద్రత కల్పించుకోవాలని అన్నారు. జిల్లాలో జూరాల ప్రాజెక్టు కింద ఆర్‌ఎన్‌ఆర్ పరిధిలో ఇల్లు నిర్మిస్తామని తెలిపారు.ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. గతంలో ధరణి వల్ల అనేక మంది రైతులు కష్టపడ్డారని కార్యాలయాల చుట్టూ తిరిగినా వారి పనులు కాలేదు అన్నారు.భూభారతి చట్టం వల్ల ప్రతి రైతుకు భద్రత కలుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు.తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు. మహిళల అభివృద్ధి కొరకు పెట్రోల్ బంకులు రైస్ మిల్లులు గోదాముల నిర్వహణకు చర్యలు తీసుకున్నామని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు 3500 ఇచ్చారని ఇంకా 1000 అదనంగా పెంచాలని కోరారు. పదవి శాశ్వతం కాదని అభివృద్ధి శాశ్వతమని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మాట్లాడుతూ,భూభారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని అన్నారు.గతంలో భూ సమస్య పరిష్కారానికి సివిల్ సమస్యలు ఉండేవని అలా కాకుండా నేరుగా తహసిల్దార్, ఆర్డీవో,కలెక్టర్ ద్వారా భూములను సమస్య పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఎకరాకు భూమికి భూదాన్ కార్డులు ఇస్తామని అన్నారు.సెక్షన్ 4 5 6 7 8 ద్వారా ఆర్వోఆర్ అప్లై చేసుకున్న వారికి పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ జరుగుతాయని అన్నారు.సాదా బైనామాల రిజిస్ట్రేషన్లు ఈ చట్టం ద్వారా చేయవచ్చని తెలిపారు. వారసత్వం సక్సేషన్ సెక్షన్ 8లో కోర్టు లోక్ అదాలత్ సమస్యల నుండి ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హన్మంతు,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,తహసిల్దార్ భూపాల్ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వము కార్మికుల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చడం సరైనది విధానం కాదని భవననిర్మాణ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు టీ.నర్సింహులు అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని యాదవ నగర్ కూలీల అడ్డ దగ్గర తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘము నాలుగవ మహాసభలకు సంబంధించి ఏప్రిల్ 21 22వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. భవననిర్మాణ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు టీ.నర్సింహులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని భవననిర్మాణ కార్మికుల బోర్డులో దళారుల బెడదను అరికట్టాలని భోగస్కార్డులు వేరువేయాలని తంబు సిస్టం తీసేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో టెస్టుల పేరుతో వివిధ రకాల పేర్లతో ఉన్న డబ్బులను కాజేసిన దళారులపై చర్యలు తీసుకోవాలి వీటిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ మరింత పెంచాలని ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలు ఇవ్వాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలి మ్యారేజ్ గిఫ్ట్ లక్ష రూపాయలు డెలివరీ బెనిఫిట్ 60 వేల రూపాయలు ఇవ్వాలని ప్రస్తుతము ఇస్తున్నటువంటి బెనిఫిట్స్ పెంచాలని బౌనిర్మాణ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే భవనిర్మాణ కార్మిక సంఘము భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపం రూపొందించడం జరుగుతుందని వారన్నారు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భవనిర్మాణ కార్మికులు ఈసారి రమేష్, కావలి వెంకటేష్, కావలి అంజి, ఈసారి వెంకటి,రామచందర్, గుంతలి రాజు ,శీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగ ఇసుక తరలిస్తున్న 05 ట్రాక్టర్ల పట్టివేత

– మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్19:** నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వీరారం వాగు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 05 ట్రాక్టర్లను మద్దూర్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 1) రాఘవేందర్, 2) తాళ్ల లక్ష్మణ్, 3) పెద్దాపురం కన్నప్ప, 4) ఎర్ర పోల్ల చేన్నప్ప, 5) తోల లక్ష్మయ్య ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ గారు తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్19:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉ







ండాలని,ఈ చట్టం ఎంతో సులభమైన, సరళమైనదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి హాజరయ్యారు. సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి పోర్టల్ ను ప్రారంభించారని, అదే రోజు కలెక్టర్ల తో సీఎం కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి పోర్టల్ లో ఉన్న నియమ నిబంధనల గురించి వివరించారని చెప్పారు. కలెక్టర్లతో పాటు రెవిన్యూ అదనపు కలెక్టర్లు, సీనియర్ రెవిన్యూ ఉన్నతాధికారులు ఈ కొత్త చట్టం లో ఉన్న రూల్స్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. అయితే ఈ నెల 17న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని మద్దూరు మండలం కాజీపూర్ లో పోర్టల్ పై నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సు ను ప్రారంభించారని తెలిపారు. ఆ సదస్సులో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాట్లు చేసి రైతుల నుంచి అధికారులు దరఖాస్తు స్వీకరించడం జరిగిందని, ఆయా దరఖాస్తుల ను భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి వారి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో 33 మ్యాడుల్స్ ఉన్నా ఏది దేనికోసమో తెలిసేది కాదని, కానీ ఈ కొత్త చట్టం లో సులభతరమైన, అందరికీ అర్థమయ్యేలా 11 మ్యాడుల్స్ ఉన్నాయన్నారు. చాలా సింపుల్ గా పోర్టల్ వెబ్ సైట్ చేశారన్నారు. గతంలో సాదా బైనామా ఒక్కటి కూడా చేయలేదని, కోర్టు స్టే కూడా ఉన్నదని చెప్పారు. ఇప్పుడు సీసీ ఎల్ ఏ నుంచి కోర్టు స్టే ను వెకెంట్ చేయిస్తారన్నారు.కొత్త పోర్టల్ లో సింగిల్ ఆఫీసర్ కు అధికారాలు ఇచ్చారని, భూ సమస్యలను బట్టి తహాసిల్దార్, ఆర్డిఓ, రెవిన్యూ కలెక్టర్ స్థాయిలో అధికారాలు ఉన్నాయని, వారి పరిధి కంటే ఎక్కువ సమస్య ఉంటే కలెక్టర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఈ పోర్టల్ లో అప్పీలు కు ఆస్కారం కల్పించాలని,తహాసిల్దార్ తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరముంటే ఆర్డిఓ కు, ఆర్డీవో నిర్ణయం పై కూడా అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. సమస్య పై కోర్టును ఆశ్రయించే అవకాశమే లేదని కలెక్టర్ తెలిపారు. ఇందులో మరో ముఖ్యమైనది భుదార్ కార్డు అని, ఆధార్ కార్డు ఎలాగో ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త చట్టం, రూల్స్ గురించి జూన్ 2 తర్వాత అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించి అక్కడి రైతుల సమస్యల పై దరఖాస్తు స్వీకరించి, వాటి పరిష్కారానికి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి మండలంలో ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేస్తామని, జిల్లా కలెక్టర్, తాను సదస్సుకు వస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చాలామంది రైతులు రైతులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుల గురించి ఆలోచించి ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చి మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ధరణి లో సమస్యలు అన్నీ ఇన్ని కాదన్నారు. అందుకే ధరణి నీ బంగాళ ఖాతం లో కలిపి భూ భారతి చట్టాన్ని తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, అదే చేసి చూపించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కొత్త చట్టంపై అందరికీ అవగాహన ఉంటే ఎవరికి వారే అధికారుల వద్దకు వెళ్లి పని చేసుకోవచ్చన్నారు. ధరణిలో సాదా బైనామా లకు అవకాశం లేకపోయిందని, నియోజకవర్గంలో వెయ్యి సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, నారాయణ పేట మండలంలోనే 200 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాక రైతులు కోర్టుకు వెళ్ళా ల్సిన పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు కోర్టుకు వెళ్లకుండా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా. దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రైతులందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకుని గొడవలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. రైతు సంఘాల నాయకులు భూ భారతి చట్టంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ సదస్సులో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, స్తానిక తహాసిల్దార్ అమరేంద్ర కృష్ణ, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య

### ప్రధానోపాధ్యాయులు నరసింహా రావు




**రాయపర్తి, ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా గట్టికల్ గ్రామపంచాయితీ ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహా రావు గ్రామస్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థుల సమక్షంలో బడిబాట బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహా రావు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన ఉచిత విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి పట్టుగొమ్మలని, ఊరి బడిని కాపాడుకోవడం ద్వారా గ్రామ అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని గ్రామస్థులను కోరారు. కృత్యాధార బోధన చేయడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత వెల్లివిరుస్తుందని, అందుకు పాఠశాల ఉపాధ్యాయులందరం కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే పాఠశాలలో వివిధ సందర్భాల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచే విధంగా క్విజ్ నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నామన్నారు. బడి ఈడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్య, గ్రామ సెక్రటరీ సుమలత, ఉపాధ్యాయులు కరుణాకర్, కుమారస్వామి, శ్రీనివాస్, మేరీ రోజ్ లీనా, కృష్ణవేణి, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, సంతోష్, నాగరాజు, దర్గయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికారంతోనే తల్లి బిడ్డల్లో సరైన ఎదుగుదల

### ఆయుష్ మండల వైద్యాధి కారిని డా. గజవెల్లి ఉషారాణి



**రాయపర్తి, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** పౌష్టికాహారం వినియోగంతోనే తల్లి బిడ్డల్లో సరైన ఎదుగుదల సాధ్యమవుతుందని ఆయుష్ మండల వైద్యాధికారిని డా. గజవెల్లి ఉషారాణి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నేతృత్వంలో ఆయుష్ అవేర్నెస్, పోషణ్ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం బాలింతలు గర్భిణీలు కిశోర బాలికలకు ఆయుష్ శాఖ సాధ్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేసి యోగ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీలక్ష్మి, విష్ణు, కల్పన, ఏఎన్ఎం వనిత, అంగన్వాడి టీచర్లు వీధ చంద్రకళ, గారే కవిత, ఆశా వర్కర్లు రాజేశ్వరి, రజిత, రజియా, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

### – కొత్తగూడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య



**కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** ములుగు జిల్లాలో జరిగిన చిన్నారి మృత్యువుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క .ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య మైతే తప్పుకుండా కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని మంత్రి సీతక్క స్పందిస్తూ హామీ ఇవ్వడం జరిగింది కావాలనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్ర రాజకీయాలు ప్రేరేపిస్తూ రాజకీయ లబ్దికోసం బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. మంత్రి సీతక్క ను సీతమ్మ అంటున్నావు నైతిక విలువలు తెలియని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ది కోసం చిన్నారి మరణాన్ని రాజకీయం చేస్తున్నారు. మంత్రి సీతక్క చిన్నారి మృతి పైన కమిటీ వేసి విచారణ చేపడుతున్నారు ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి సీతక్క ,కరోనా కష్ట కాలంలో ప్రజల ప్రాణాల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని గొప్ప వ్యక్తి సీతక్క ధరణి పోర్టల్ దగ పైన, భూభారతి తీసుకురావడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిర్ణించుకోలేకపోతున్నారు. సభలతో ఆడంబరాలు చేసేది మేము కాదు రజతోత్సవ సభలంటూ మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆడంబరాలు చేస్తున్నారు మంత్రి సీతక్క పైన నిరాధారణమైన ఆరోపణలు మానుకోవాలని వారు హెచ్చరించారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పెద్దమ గుడికి సుమారు 5 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి లింగగిరి గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ మండల నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిందం కుమార్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ సర్పంచ్‌లు భాస్కర్ చంద్రయ్య గణేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ నాయకుడు మాధారపు చరణ్ కుమార్ మాజీ ఎంపిటిసి వెంకన్న అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ చీకటి చిన్న రాజు భూక్య శ్రీనివాస్ సప్పిడి సాగర్ నరేష్ ప్రభాకర్ అశోక్ రాంచంద్రు శ్రీను సాల్మోన్ వెంకన్న ప్రణయ్ అశోక్ రాంచంద్రు దాసరి చిన్న కట్టయ్య రాకం శ్రీను సంపత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతర షురూ..

- కోరిన కోర్కెలు తీర్చే తల్లి గంగాభవాని
- తానంచర్లలో నేటి నుంచి జాతర ప్రారంభం
- మూడు ఉమ్మడి జిల్లాల నుంచి పోటెత్తనున్న భక్తులు
- ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు





**మరిపెడ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామ శివారుపాలేరు నది వాగు ఒడ్డున స్వయంభుగా వెలసిన గంగాభవాని అమ్మవారు ఎంతో ప్రసిద్ధి.ప్రస్తుత మహబూబాబాద్, ఖమ్మం,సూర్యాపేట జిల్లా సరిహద్దు ప్రాంతమైన మరిపెడ మండలంలో ఈ గంగాభవాని ఆలయం కొలువై ఉంది.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా ఇక్కడి జాతర పూర్వం నుంచి ఎంతో ప్రసిద్ధి గావించడంతో ఉమ్మడి జిల్లాలైన వరంగల్, నల్లగొండ, ఖమ్మం నుంచి వేలాది మంది భక్తులు హాజరై తమ భక్తని చాటుకుంటారు.


కులమతాలకు అతీతంగా భక్తులు పెద్దసంఖ్యలో ఇక్కడి జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నెల 20 నుంచి 23 వరకు మూడు రోజులు జరిగే ఈ గ్రామ దేవత జాతరకు వివిధ వాహనాల్లో వచ్చి వారి కోరికలు తీర్చుకొని వెళ్తారు. భక్తుల రాక కోసం ఎదురు చూస్తున్న అమ్మ వారి ఆలయాన్ని అన్ని హంగులతో ఆలయంముచ్చటగా ముస్తాబైంది.

**ఆలయ పూర్వ చరిత్ర :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామ భూస్వామి రామసహాయం రాఘవరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో స్వయంభుగా వెలసిన గంగాభవాని అమ్మ వారు రాఘవరెడ్డి కలలో కనిపించి తనకు పూజలు చేయాలని ఆదేశించింది.రాఘవరెడ్డి తన యాదవ మిత్రులతో కలిసి వెళ్లి కలలో వచ్చి స్థలంలోని దట్టమైన అటవీని తొలగించి చూడగా ఆశ్చర్యానికి గురయ్యారు. యావత్ భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా అతిపెద్దదైన 'ఏకశిల శివలింగాకారం' ఓ రాతి శిలకు అమ్మవారి విగ్రహం దర్శనమిచ్చింది. అప్పటి నుంచి నేటి వరకు రాఘనరెడ్డి కుటుంబీకులు ధర్మకర్తలుగా, యాదవులు పూజారులుగా ఉంటూ ప్రతి ఏటా అమ్మవారికి జాతర నిర్వహిస్తూ, మరో పక్క ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీర్చు అమ్మవారిగా ఎంతో ప్రసిద్ధి గావించింది.సంతానం లేని వారికి తప్పనిసరిగా సంతాన ప్రాప్తి కలుగుతుందని, పాడిపంటలు, కుటుంబ సుఖసం తోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

**భక్తులకు సకల సౌకర్యాలు :** తానచంర్ల శివారు పాలేరు నది ఒడ్డున ఉన్నే గం గమ్మ జాతరకు వచ్చే భక్తుల సకల సౌకర్యాలు ధర్మ కర్తలు కల్పించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఆలయ ప్రాంగణంలో ఐదు చేతి పంపులు,ఓ హౌజ్,రెండు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు.ఎండలు తీవ్ర తరం అయినందున చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆలయ ధర్మకర్తలు రామసహాయం సత్యనారాయణరెడ్డి సూచించారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మంత్రి సమీక్ష
- సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







**వరంగల్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలసి సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**చెన్నారావుపేట ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాలో వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులు నవ్య-హరిప్రసాద్ లను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామెరుప్పల శేఖర్, సీనియర్ నాయకులు సంగెం శంకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చ అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, ఈదునూరి విజయ్ కుమార్, గుల్లపల్లి రాజు ,హరీష్ ,సుమన్, ఆర్య, ఉమ్లా, దేవేందర్ కుమార్, సన్నిహితులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

### తాసిల్దార్ శ్రీనివాస్

**రాయపర్తి, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వచ్చిన భూభారతి చట్టంపై సోమవారం 21.4.25 న భూభారతి చట్టంపై ప్రజలకు ప్రజాప్రతినిధులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ జిల్లాఅధికారులు హాజరు అవుతున్నందున ప్రతి ఒక్కరు కార్యక్రమానికి విచ్చేసి భూభారతి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కోరారు.

## మాది పోరుగల్లు గడ్డ.. మేము ఓరుగల్లు బిడ్డలం పోరాడి సాధించుకుంటాం

### – మేము పోరాడేది మా హక్కుల కోసమే
### – రాజ్యాంగబద్ధంగా న్యాయం జరిగే వరకు పోరాడుతాం
### – వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** మాది తెలంగాణ రాష్ట్రం...అందులో పోరాటాలకు గడ్డ అయిన ఓరుగల్లు ముద్దుబిడ్డలం.. పోరాడుతాం.. మా హక్కుల కోసం.. రాజ్యాంగబద్ధంగా పోరాడుతాం.. న్యాయంగా పోరాడుతాం.. అనుకున్నది సాధిస్తాం.. జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించి తీరుతామని వరంగల్ తూర్పు జర్నలిస్టులు ధీమా వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ సాధనకై దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ లోని గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు నిర్వహించిన నిరాహార దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు పలువురు రాజకీయ, సామాజిక మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు తాము కూడా పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. తూర్పు జర్నలిస్టులో ఏళ్ల తరబడి ఎదురు చూడడం తప్ప ఇంతవరకు ఏ ఒక్క జర్నలిస్టుకు ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఎలక్షన్లు వచ్చిన ప్రతిసారి జర్నలిస్టులందరికీ ఇండ్లు, స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం ఎలక్షన్ల తర్వాత అధికారం చేపట్టిన పిదప హామీని తుంగలో తొక్కడం పరిపాటిగా మారిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా శాంతియుత రీతిలో గత ఆరు రోజులుగా జర్నలిస్టులంతా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ అధికార ప్రభుత్వానికి కనీసం చలనం కలగడం లేదని అన్నారు. ఇకనైనా జర్నలిస్టుల కు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేదంటే రాబోయే రోజుల్లో ఈ దీక్షను మరింత ఉధృతం రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులందరినీ ఏకం చేస్తామని తెలిపారు. ఇట్టి దీక్షలో సుమారు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే వేడుకలు..

### – ఆట పాటలతో సందడి చేసిన విద్యార్థులు మంచి విద్య అందించడమే గోల్డెన్ స్కూల్ లక్ష్యం..
### – స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్..






**ఎల్కతుర్తి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే (సెలబ్రేషన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల యాజమాన్యం మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు డ్యాన్స్ లతో సందడి చేశారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ మాట్లాడుతూ. గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టడం సంతోషంగా ఉందని విద్యార్థులకు బోధించే విద్య మొదటి దశలోని తీర్చిదిద్ది ఉన్నతమైన చదువుల వైపు మళ్లించడమే మా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ లక్ష్యం అని తెలిపారు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులను అన్ని రంగాల్లో వారి భవిష్యత్తును ఉన్నతమైన శిఖరాలుగా నిర్మించుకోవడానికి బాటలు వేయడమే నా స్కూల్ యొక్క ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఐశ్వర్య అంకిత స్రవంతి చందన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమైఖ్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



**ఆత్మకూరు, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలంలో గ్రామ సమైఖ్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. శనివారం ఆత్మకూర్ మండలంలో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అగ్రంపాడు శ్రీ వెంకటేశ్వర గ్రామైక్య సంఘం, కటాక్షపూర్ సాయి శివ గ్రామైక్య సంఘం, బ్రాహ్మణపల్లి వెన్నెల గ్రామైక్య సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించినారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జయపాల్ రెడ్డి, ఎండి గఫూర్, బోరిగం స్వామి, అగ్రంపాడు జాతర చైర్మన్ రమేష్, ఏఎంసీ మార్కెట్ కమిటీ సభ్యులు కాడబోయిన రమేష్, పిట్టల రాజేందర్, నవ్వీర్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, అగ్రంపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలియా, కామారం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, కామారం మాజీ సర్పంచులు జన్ను సుధాకర్, సాంబ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగమూర్తి, మొగిలి, మంత్రి రవి, అలువాల రవి, తాళ్ల కిరణ్, పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ..






భీమదేవరపల్లి,ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి : ఈ మండల కేంద్రంలోనీ భరత మాత మండల సమాఖ్య భవనంలో జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పోరు యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 21న మాణిక్యపూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర జరుగనున్నందున శని వారం వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు దళిత బహుజన సంఘాలు, డ్రగ్స్ నిర్మూలన కోరుకునే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోరు యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎస్సై సాయిబాబు, ఎంఈఓ సునీత, డిపిఎం ప్రవీణ్ కుమార్, ఏపిఓ దేవానందం, డాక్టర్ సుధాకర్, డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎండి షబానా, కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, లక్ష్మణ్ గౌడ్, దండు లక్ష్మి, మాజీ మహిళా అధ్యక్షురాలు రజిత, ఎర్ర కార్తీక్, వేముల జగదీష్, గాండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలి

### – ములుగు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి బడే నాగజ్యోతి



**కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ అధ్యక్షతన మండల కేంద్రం లో నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి లో జరిగే రజతోత్సవ సభ సన్నాహక సమావేశనికి కొత్తగూడ .గంగారం మండలాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించి సభను విజయవంతం చేయాలనివాల్ పోస్టర్ లు ఆవిష్కరించి ఉమ్మడి మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బడే నాగజ్యోతి రెండు మండలాల నుండి రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని బడే నాగజ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ & గంగారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీజీ 3వ సెమిస్టర్ ఫలితాలలో జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్ధుల ప్రభంజనం

భువనగిరి,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
శనివారం ప్రకటించిన పీజీ -3 వ సెమిస్టర్,ఫలితాలలో భువనగిరి పట్టణం లోని స్ధానిక,జాగృతి కళాశాల విద్యార్థులు సామఅశ్విని 9.27/10జి పి ఏ,మంతపురం





నవ్య,9.0/10 జి,పి,ఏ,లు సాధించారు.మరియు.
ఎం ఎస్సి(ఆర్గానిక్ కెమెస్ట్రీ, కోర్స్ నందు,78% శాతం ఉత్తీర్ణత సాధించి,పీజీ ఫలితాలలో కూడా యూని వర్సిటీ టాప్ ర్యాంక్ కాలేజీ గా జాగృతి కళాశాల నిలిచింది. ఈ సందర్బంగా జాగృతి విద్య సంస్థ ల చైర్మన్,డా.బొజ్జా సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రస్తుత,పరిస్థితులకు అను గణంగా మనం మనల్ని తగు విధంగా తయారు చేసుకో వాలని,యూనివర్సిటీ బంగారు పతకం సాధించే విధంగా చివరి సెమిస్టర్ కు సన్నద్ధమవ్వాలని కోరారు. విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు,మెమెంటోలు ఇచ్చి అభినందించారు.ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సి హెచ్ నవీన్, అధ్యాపకులు ప్రవీణ్,సిహెచ్ బాలేశ్వర్ బి,సుధ,బి,బస్వరాజు పి వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**నాంపల్లి,ఏప్రిల్,19(ప్రజా జ్యోతి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బందిగా కలగకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శనివారం నాంపల్లి లో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు సుమారు 70 నుండి 80 మంది రైతులు రాశులు పోసుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు. గోనె సంచులు ఇచ్చి



సంచుల్లో తేడా లేకుండా కొత్త సంచులు ఇవ్వాలని రైతుల కోరుతున్నారని, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తేమశాతం చూడకుండా కొనుగోలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వాలని,సన్న వడ్ల కే కాకుండా దొడ్డు రకం వడ్ల కుడా రూ.500 బోనస్ ఇవ్వాలని, అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వరి ధాన్యాన్ని వేగవంతం చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకి రూ. 30వేల చొప్పున ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ,కార్మికులకి నీళ్లు మజ్జిగ, మెడికల్ సౌకర్యం ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి, సిఓ నితీష్ చంద్ర, యాదమ్మ, శేఖర్ రెడ్డి, రైతులు యాదయ్య, రమేష్, రాములు, సత్తయ్య, నాగేష్,రవి, పర్వతాలు, సైదులు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ ల దిష్టిబొమ్మలను దహనం చేసిన బిజెపి నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):
వేములపల్లి మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ల పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ ల దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా పెదమాం భరత్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయి లు గా ఉన్న నాయకులను కాపాడు కోవడం కోసం కాంగ్రెస్ నాయకులు ఈ డి ఆఫీసుల ముందు ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఎటువంటి అవినీతికీ తావు లేకుండా గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వంపై,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లను అడ్డగోలుగా నిందించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ లు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అయిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చాతకాక డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందన్నారు. దేశ ప్రధానిపై అనుచిత వాక్యాలు చేయడం ప్రధానమంత్రి పదవిని అవమానించడం అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టడం, చట్టాలను ధిక్కరించడం వంటి చర్యలకు పాల్పడిన అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, దళిత మోర్చా జిల్లా నాయకులు సోమయ్య, యువ మోర్చా నాయకులు మల్లికాంటి రమేష్,నిమ్మనగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, బిజెపి నాయకులు కందాటి రమేష్ రెడ్డి, మజ్జిగపురాంరెడ్డి,పెదమాం వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సతీష్, దుర్గ, ప్రదీప్, లింగరాజులు తదితరులు పాల్గొన్నారు.



## ధరణి దరిద్రం.. భూ భారతితో భూ సమస్యలకు ఇక చరమగీతం

### భూ భారతి చట్టం దేశానికే ఆదర్శం
### తల్లితో బిడ్డకు ఎంత బంధం ఉందో.. భూమితో రైతుకు అంతే బంధం
### ఎమ్మెల్యే మందుల సామెల్

నాగారం, ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి):
దేశంలో భూభారతి చట్టం ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తిరుమలగిరి మండలం



తోపాటు నాగారం మండలం ఫణిగిరి గ్రామ ఆనంద గార్డెన్ లో భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని శనివారం అడిషనల్ కలెక్టర్ రాంబాబు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో నెలకొన్న భూ సమస్యలతో పాటు ఇతర సమస్యలన్నింటికీ భూ భారతి చట్టంతో పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే సామెల్ అన్నారు. పేద ప్రజలు కొనుగోలు చేసిన భూముల అంశంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో ఇబ్బందులకు గురయ్యారని వెల్లడించారు. ప్రస్తుతం భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకుని, భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్న రైతుల వద్దకే రెవిన్యూ బృందాలు వస్తాయన్నారు. అన్నదాతలంతా.. భూ భారతి లోని సెక్షన్ల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు ప్రజా ప్రభుత్వం భూ భారతిని అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. తల్లితో బిడ్డకు ఎంత బంధం ఉందో.. భూమితో రైతుకు అంతే బంధం ఉందన్నారు. గతంలో ధరణి ద్వారా బడుగు బలహీన వర్గాల భూములు లాక్కున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్న ప్రభుత్వం మెరుగైన పాలన ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి సారథ్యంలో అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీ శ్రీనివాస్, నాగారం తాహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో మారయ్య, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెం చంద్రశేఖర్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఏవో శ్రీకాంత్ వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులకు నెలసరి ఆదాయం

తుంగతుర్తి, ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి):
దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ అన్నారు. తుంగతుర్తి మండలం బంద రామరం గ్రామంలోని ఐ కే పి వద్ద కొనుగోలు కేంద్రం వద్ద ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేయడం వలన రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది వారు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ. 4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు వారు సూచించారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ



అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగుచేస్తున్న పలు క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు ఎలగందుల రమేష్, రైతు గడ్డం సత్యనారాయణ, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని బిజెపి అనగదొక్కాలని చూస్తుంది

### రాజ్యాంగం ఒక పుస్తకం కాదు.. అది ఒక పవిత్ర గ్రంథం
### రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి):
రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై




సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తూర్పుగూడెం, గానుబండ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని ఆయా గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేయించి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ మాట్లాడుతూ%జొ% మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెర వేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరీ గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ ఉండదని మహేందర్, జిల్లా నాయకులు రుద్ర రామచంద్ర,దాసరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమన్న, లక్ష్మీనర్సు, దాసరి మధు, నరసయ్య, నాగయ్య, లింగయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### పీఎం శ్రీ జడ్పీ పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహణ

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):
విద్యార్థి దశ నుండే పని అనుభవం,పరిసరాల పరిశుభ్రత అవగాహన..కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ అన్నారు. కాపాడదామని స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు వలన విద్యార్థి దశ నుండే పని అనుభవం, శ్రమ పట్ల గౌరవభావం, అవగాహన




శనివారం నాడు కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల యందు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పాఠశాల ఆవరణ పరిశుభ్రత కోసం కృషి చేయడం, పాఠశాల ఆవరణలో మెడికల్ ప్లాంట్స్, ఫ్లవర్ ప్లాంట్స్, ఆకుకూరలు కూరగాయల కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి సంరక్షణ చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని ఏర్పడతాయని తెలిపినారు. పాఠశాలలోని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, రాష్ట్రీయ ఆవిష్కార్ సప్త హ్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రీన్ షర్టులు, క్యాప్ లు ధరించి పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలు, నీటి సరఫరా సంరక్షణ పద్ధతులను, పరిసరాల పరిశుభ్రత విషయాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నేటి నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు

### పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించాలి
### మండల విద్యాధికారి సలీం షరీఫ్

**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**
కోదాడపట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, ఎస్ఎస్ బి ఎం బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ఓపెన్ స్కూల్



10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఇన్విజిలేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. కె ఎస్ఎస్ బి ఎం బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, బాలుర ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డి పాఠశాలల్లో ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండున్నర నుండి 5:30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షలు నేటి నుండి 26వ తారీకు వరకు జరగనున్నాయన్నరు. విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డును కచ్చితంగా తీసుకురావాలని లేనిఎడల పరీక్షలకు అనుమతించరని తెలియజేశారు. ఈ సమావేశంలో చీఫ్ సూపర్డెంట్ జి రాజు డిపార్ట్మెంటల్ అధికారి మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాక్టరును నుండి ఢీ కొట్టిన లారీ.. వ్యక్తి మృతి

**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**
ట్రాక్టర్ను లారీ వెనక నుండి ఢీ కొట్టిన ఒకరు మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని కొమరబండ శివారులోని జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల



ప్రకారం నేరేళ్ల సైదులు(55) తన కుమారుడితో కలిసి సూర్యాపేట వెళ్లి మామిడికాయలు దింపి తిరిగి తన స్వగ్రామమైన వాయిల సింగారం వెళ్లేందుకు వెళ్తున్న క్రమంలో వెనుక వైపు నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో కొమరబండ జాతీయ రహదారి వద్ద ఉన్న ఫుడ్ ప్లాజా సమీపంలో లారీ ట్రాక్టర్ను వెనుక నుండి కొట్టడంతో సైదులు అక్కడక్కడ మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి సంఘటనకు చేరుకొని మృతదేహాన్ని పంచినామా నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల విగ్ర ఆవిష్కరణ

**మునుగోడు ఏప్రిల్18 (ప్రజా జ్యోతి)**
నల్గొండ జిల్లా మునుగోడు మండల పరిధిలో పలివెల గ్రామంలో కొండవీటి బుచ్చిరెడ్డి కొండవీటి జగన్ మోహన్ రెడ్డి విగ్రహ



ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమానికి గుత్తా సుఖేందర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను వాళ్ళు చేసిన త్యాగాలను మరువలేమంటూ నిజాం సర్కార్ను తరిమికొట్టిన గడ్డ మన గ్రామం పలివెల బానిస సంకెళ్ల నుండి తప్పించిన భూమికోసం భుక్తి కోసం సాయుధ పోరాటం నుండి అలుపు ఎరగని గొప్ప త్యాగమూర్తులను పేర్కొన్నారు ఇక్క నుండి మేము చేయవలసిన పనులు మరెన్నో చేయాలని బ్రాహ్మ వెల్లంల లో నీ ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి ప్రతి గ్రామంలో చెరువులకు నీరు అందించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ శాసన మండలి సభ్యుడు నెల్లికంటి సత్యం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిపిఐ రాష్ట్రనాయకులు పల్ల వెంకటరెడ్డి మునుగోడు మాజీ శాసనసభ్యుడు ఉజ్జయిని యాదగిరిరావు కొండ లక్ష్మయ్య గోస్కొండ లింగయ్య ఈటెల జమున శ్రీనివాస్ రెడ్డి సివిల్ ఇంజనీర్ రిటైర్డ్ శ్యామ్ సుందర్ రెడ్డి నాగ హర్షిత్ రెడ్డి నంద్యాల నరసింహారెడ్డి జాతీయ బిసి సంఘ అధ్య క్షులు జాజుల శ్రీనివాస్ కొండవీటి మధుసూదన్ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను కొండవీటి సురేందర్ రెడ్డి కొండవీటి అనిల్ రెడ్డి సాయుధ పోరాటం వీరుల కుటుంబాలు వాళ్ల వారసులు తదితరు లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలు పరిశీలించిన సిపిఎం నాయకులు

**చిట్యాల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):**
వడగండ్ల వానల వల్ల దెబ్బతిన్న వరి పంటలను, ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాలలో శుక్రవారం సాయంత్రం కురిసిన వడగండ్ల, వడగాల్పులతో



తడిసిన ధాన్యాన్ని,పంట పొలాలను రైతు సంఘం, సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.నష్టాన్ని సంబంధిత అధికారులు అంచనా వేసి కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి,అరూరి శంభయ్య, నాతి వెంకట్రామయ్య,దేశబోయిన లింగస్వామి, నర్సింహా, సుర్కంటి పాపిరెడ్డి, కందాటి యాదిరెడ్డి,గడ్డం చంద్రారెడ్డి, లక్ష్మమ్మ, సాయి రెడ్డి, మెట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ రాహుల్ గాంధీలకు దేశ ప్రజల మద్దతు



**నిజామాబాద్ జిల్లా ప్రజాజ్యోతి ఏప్రిల్ 19**నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఈడి చార్జ్ షీట్ లో అక్రమంగా సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై దాఖలు చేసిన తప్పుడు కేసులకు నిరసనగా జాతీయ యూత్ కాంగ్రెస్ పిలుపులో భాగంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నిర్వహించిన హైదరాబాదులోని ఈ.డీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ తో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులను హైదరాబాద్ లో అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే అక్రమంగా మా అగ్ర నాయకులైన సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై ఈ.డి తో చార్జిషీట్ లో అక్రమంగా వారి పేర్లను చేర్చారని ఆయన మండిపడ్డారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక సోనియా గాంధీ పై మరియు రాహుల్ గాంధీ పై అక్రమంగా అవినీతి బురద జల్లే కుట్రను మోడీ మరియు అమిత్ షాలు చేస్తున్నారని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా గాంధీ కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ రాహుల్ గాంధీ యొక్క నీతి నిజాయితీ నిబద్ధత దేశ ప్రజలందరికీ తెలుసునని, రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి బంగపాటు తప్పదని గ్రహించి అక్రమంగా గాంధీ కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ని వేధించే ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుయుక్తులకు పాల్పడిన దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని వారికి దేశ ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంజిని గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్ ,బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షులు చరణ్ గౌడ్,నార్త్ మండల్ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు గడ్కోల్ సంతోష్, మాక్లూర్ మండల్ అధ్యక్షులు వినోద్ పాల్గొన్నారు.

## 75శాతం కొనుగోలు పూర్తి: సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్



**నసురుల్లాబాద్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 19** బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి ప్రాథమిక సహకార సంఘం పరిధిలో 75 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని దుర్కి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు దివిటి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సుధాకర్ లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. సొసైటీ పరిధిలో ఇప్పటి వరకు 392 మంది రైతుల నుండి సుమారు 1,07, 900 బస్తాల ధాన్యం కొనుగోలు పూర్తి చేశామన్నారు. 105 మందిరైతులకు 2,78, 3000రూపాయలు అందజేశామన్నారు. త్వరలో బ్యాంకు ద్వారా మిగతా రైతులకు నేరుగా వారి అకౌంట్లో జమవుతాయని తెలిపారు. రైతులనుండి 75శాతం నాణ్యమైన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు చేశామని మిగతా 25శాతం త్వరలో కోనుగోలు పూర్తి చేస్తామన్నారు. పూర్తి స్థాయిలో గిన్ని బ్యాగులు ఉన్నాయని, హమాలీల కొరత లేదన్నారు. ఎలక్ట్రానిక్ కాంటాలు మొదలగు వాటికి ఎలాంటి కొదువ లేదని త్వరలో కోనుగోలు పూర్తి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా కొనుగోలుచేస్తున్నామని, రైతులు కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు అన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ఎల్లారెడ్డి ఏప్రిల్- 19(ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని ఈనెల 27 వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫామ్ హౌస్ లో విజయోత్సవ సభకు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. ఈ 27న నిర్వహించే సభకు ఎల్లారెడ్డి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన డైరీలను క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు నర్సింలు, సాయిలు, నాయకులు సాయిలు,శ్రవణ్,బబ్లు, అరవింద్ గౌడ్, పృథ్వీరాజ్, మల్లారెడ్డి, నాగం రాజయ్య, బొగ్గు సాయిలు, గంగారెడ్డి, వసంతం, విట్టల్, నెల్లి గోపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు పైన అవగాహన కార్యక్రమం





**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 19.** శనివారం తెలంగాణ నాబ్ హైదరాబాద్ , ఆధ్వర్యంలో మాచరెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచారెడ్డి, చుక్కాపూర్, ఎల్లంపేట్ మరియు లచ్చపేట్ గ్రామాల్లో కల్తీ కల్లు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు, డ్రగ్స్ మరియు గంజాయి తాగాద్దు అని, అవి తాగితే జరిగే అనర్థాలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ ప్రసాద్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, డాక్టర్లు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. దేవిధంగా అవగాహన పోస్టర్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

# డ్రైవర్ అజాగ్రత్త వల్ల వ్యక్తి మృతి



**నిజామాబాద్ జిల్లా ప్రజాజ్యోతి ఏప్రిల్ 19** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో తాళ్లపల్లి గ్రామంలో లారీ టైర్ ఎక్కి సూరజ్ మృతి ఫిర్యాదుదారుడు పరమేష్ కుమార్ ఫిర్యాదు ఏమనగా మృతుడు సూరజ్ కుమార్ %బా/శీ% బెచన్ సర్దార్ %=/శీ% బీహార్ ప్రాంతము నుండి వలస కూలీలుగా వచ్చిన కొంత మంది రావడం జరిగింది నెల రోజుల క్రితం తాళ్ళపల్లి సొసైటీ కి వడ్లను సంచులలో నింపి లారీలలో లోడ్ చేయించే పని మిద తాళ్ళపల్లి గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నారు. పని ముగించుకొని రూమ్ కి వచ్చిన తర్వాత మృతుడు ఇంట్లో వాళ్ళకి ఫోన్ మాట్లాడుకుంటూ బయటకి వెళ్లి ఫోన్ మాట్లాడిన తర్వాత అక్కడే ఉన్న వరికుప్పల దగ్గర పడుకున్నాడు, వ్యక్తిని గమనించని లారీ డ్రైవర్ లారీ నంబర్ %యా 16 ఖదీ% 6789 గల లారీ డ్రైవర్ అయిన రౌతు రాజు అజాగ్రత్తగా మృతుడిని గమని%శీ%చకుండా అతనిపై నుండి లారీ టైర్ ఎక్కించగా మృతుడు అక్కడికక్కడే మృతి చెందినాడు. పిర్యాదు పరమేష్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

## 68వ స్కూల్ గేమ్స్ జాతీయ బేస్ బాల్ పోటీలకు జెడ్పిహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థులు


– సంకెపల్లి శశి కుమార్ ర్యపాన్ గంగోత్రి



**నిజామాబాద్ జిల్లా ప్రజాజ్యోతి ఏప్రిల్ 19** గత సంవత్సరం నవంబర్ 16 నుండి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్ జిల్లాలో జరిగిన 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్ బాల్ పోటీలలో జిల్లా బాల బాలిక జట్లను ప్రథమ స్థానంలో నిలపడానికి కృషిచేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలుర విభాగంలో సంకెపల్లి శశి కుమార్ బాలికల విభాగంలో ర్యపాన్ గంగోత్రిలు జాతీయ పోటీలకు నింపికైనారు. ఈనెల 22 నుండి 26 వరకు చత్రసాల్ స్టేడియం మోడల్ టౌన్, న్యూఢిల్లీ లో జరిగే 68వ స్కూల్ గేమ్స్ జాతీయ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు, ఈ సందర్భంగా జాతీయ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్రాన్‌పల్లి మండల విద్యాధికారి మూడేళ్ల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు జాతీయ పోటీలలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వచ్చే విద్యా సంవత్సరం మరింత మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి జాతీయ అంతర్జాతీయ పోటీలలో రాణించేలా కృషి చేస్తామన్నారు.

## ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

– రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19.** అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి. తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు. సన్న బియ్యం సరఫరా ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు,పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయం నుండి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 446 వరి ధాన్యం కొనుగోళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 183 ఐకేపీ కేంద్రాలు ఉన్నాయని, 63 కేంద్రాల్లో సన్నబియ్యం కొనుగోళ్లకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 4.49 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం, 1.139 లక్షల సన్న బియ్యం కొనుగోలుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 4314 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం, 53340 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన తార్పాలిన, మిగతా ఏర్పాట్లు చేయడం జరిగింది తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్ నాయక్, ఆర్డీఓ మన్నే ప్రభాకర్, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహం సేవలు అభినందనీయం

– 53 యూనిట్ల రక్తం సేకరణ.

–షేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 19.** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా షేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. నేటి వరకు 2400 పైగా యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్, నాయకులు చంద్రకాంత్, సంజీవ రెడ్డి, లక్ష్మీ నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్, ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి, జమీల్, వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.



## అంగన్వాడి సెంటర్‌లో సామూహిక శ్రీమంతాలు



**బీర్కూర్ ప్రజాజ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 19** బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో, కిష్టాపూర్ అంగన్వాడి సెంటర్ లో డాక్టర్ శ్రీలత ,సిడిపిఓ సౌభాగ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమలత ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక శ్రీ మంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు, గర్భిణులకు తగు జాగ్రత్తల గురించి సూచనలు చేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో గర్భిణీలతో పాటు అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్లు తాగకుండా ఉండవచ్చు

నార్కోటిక్స్ ఎస్సై నర్సింహులు



**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 19** బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో కల్తీ కల్లు తాగకుండా ఉండలేమనేది అపోహ మాత్రమేనని నార్కోటిక్స్ ఎస్సై నర్సింలు అన్నారు. శనివారం బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో కల్తీకల్లు పై ప్రజలకు పోలీసులు వైద్య సిబ్బంది ఎక్సైజ్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో బీర్కూర్ ఎస్సై రాజశేఖర్, పోలీస్ వైద్య సిబ్బంది, నాయకులు బోయిని శంకర్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే సాధించనిది ఏది లేదు

ఎన్నో సంవత్సరాల నిరీక్షణ ఫలం

దాసరి మహేందర్



**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి ఏప్రిల్ 19.** ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను ట్రస్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులు సాధించిన దాసరి మహేందర్, శ్యామ్ గౌడ్ లను పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బాన్సువాడ ట్రస్మ అధ్యక్షులు పాశం రాజిరెడ్డి మాట్లాడుతూ ట్రస్మా కుటుంబానికి చెందిన యువకులు ప్రభుత్వ ఉద్యోగాలుసాధించడం అభినందనీయమన్నారు. భవిషత్తులో వారు మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాన్సువాడ ట్రస్టఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి షేక్ లడ్డు, కోశాధికారి యాదగిరి, జగన్, గణేష్, కిరణ్, ఫయాజ్, ఇస్మాయిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కులు ఎంతోమందికి ఆసరా



**బీర్కూర్ ప్రజా జ్యోతి బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 19.** బీర్కూరు మండలంలోని బరంగేడ్గి గ్రామానికి చెందిన పసుపుల దాసరబోయి %ం/శీ% బాలబోయి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు ఆయనకు సి.ఎం.ఆర్ చెక్కు భరింగి ఏడిగి కాంగ్రెస్ నాయకులు 25000 రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోండ్ల శ్రీనివాస్,దేవానంద్ దేశాయ్,పసుపుల రమేష్,కుమ్మరి గంగారాం,మేత్రి నాగగొండ, వీరప్ప, సాయిలు,దశరథ్, హన్మగొండ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## 38వ బోర్డ్ తెలంగాణ అగ్రో ఇండస్ట్రీ మీటింగ్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 19.** శనివారం హైదరాబాద్ లో 38 వ బోర్డు తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్ లో బోర్డు డైరెక్టర్లు ఐఏఎస్ లు ఉదయ్ కుమార్ గోపి మరియు ఎం డి రాములు , జనరల్ మేనేజర్ యూనుస్, చంద్రకళ డైరెక్టర్, మనోజ్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మురుగు పరుగు

**జగదేవపూర్: ఏప్రిల్19(ప్రజాజ్యోతి)**
ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం పడకేస్తుంది. ఎక్కడికి అక్కడ మోరీలు నుండి దుర్వాసన వెదజల్లుతుంది. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేం పట్టనట్లుగా



వ్యవహరిస్తున్నారు. జగదేవపూర్ ఉమ్మడి మండలం పిటి వెంకటాపూర్ గ్రామంలో మురికి కాలువలు అద్వానంగా తయారయ్యాయి. స్థానిక గాంధీ చౌరస్తా వద్ద మురికి కాలువ లేక మురుగునీరు రోడ్డుపై పారుతుంది. పలుసార్లు సంబంధిత అధికారులకు మురికి కాల్వలు నిర్మించాలని గ్రామస్తులు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు పరడంతో ఈగలు దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నమని గ్రామస్తులు వాపోతున్నారు. అటువైపు నుండి వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని గ్రామంలో పారిశుద్ధ నిర్మూలన చర్యలు చేపట్టి నూతనంగా మురికి కాలువల నిర్మించాలని కోరుతున్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### కెసిఆర్ పాలనలోని తెలంగాణ అభివృద్ధి
### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**రాయపోల్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి.**
బిఆర్ఎస్ ఇరవై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న జరిగే సభకు గులాబీ శ్రేణులు దండులా కదిలి రావాలని దుబ్బాక ఎమ్మెల్యే





కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని జిఎల్ఆర్ గార్డెన్ లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. మళ్లీ బిఆర్ఎస్ కు మంచి రోజులు రాబోతున్నాయని కార్యకర్తలు ఆధైర్యపడొద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలో గెలిచే వారికే టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభకు ప్రతి గ్రామము నుండి చీమలదండులా కదలాలని కోరారు. తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, తాజా మాజీ కోఆప్షన్ నెంబరు పర్వేజ్, తాజా మాజీ సర్పంచుల పోరం అధ్యక్షుడు వెంకట నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకట్ గౌడ్, రైల్వే బోర్డు నెంబర్ తాజామాజీ లక్ష్మారెడ్డి, రాష్ట్ర యువజన నాయకుడు హనుమాన్ల రాజిరెడ్డి, నాయకులు కల్లూరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, రాయపోల్ వివిధ గ్రామాల సర్పంచులు బేగంపేట్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ రాంచంద్రం గౌడ్, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి, తాటికొండ నవీన్, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఏఈఓ

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
మండలంలోని చిన్నచింతకుంట, పెద్దచింతకుంట గ్రామాలలో ఈదుర గాలులు వడగండ్ల



వానలతో దెబ్బతిన్న వరి పంటను శనివారం మండల విస్తీర్ణ అధికారి నిరోషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట నివేదికను తయారుచేసి ఉన్నత అధికారులకు పంపడం జరుగుతున్నవారు. గ్రామస్తులు పాండారి శ్రీశైలం యాదవ్, వజ్జా పెంటయ్య,కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి అంతయ్య, కుమ్మరి కిష్టయ్య, బుర్ర దుర్గ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, జనుముల లింగం ఉన్నారు.

## నీటి అవస్థలు.. మహిళల కష్టాలు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి):** ప్రజలు త్రాగునీటి ఇబ్బంది పడొద్దన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ప్రతి గ్రామానికి నిరందించేందుకు నల్ల కనెక్షన్లు ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం కొనసాగుతున్న పాలన



అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ గ్రామాన భగీరథ నీళ్లు అందడం లేదు. నర్సాపూర్ మండలం నత్నయపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా భగీరథ నీరు సరఫరా కాక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు గ్రామంలోని చిన్ననీటి ట్యాంకు నుండి బోర్ల వద్ద నుండి నీటిని తెచ్చుకునే దుస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. నీటి సమస్య తీర్చమని ప్రత్యేక కార్యదర్శి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు స్పందించి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు.

# ప్రతి మనిషికి ప్రమాద బీమా అవసరం

### ప్రతి రోజు 6 అరుపాయలతో 40 లక్షల ప్రమాద బీమా అందుబాటులో ..
### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు

**జగదేవపూర్: ఏప్రిల్19(ప్రజాజ్యోతి):**
జగదేవపూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు 2000 వేల రూపాయల ప్రమాద బీమా పత్రాన్ని ఎమ్. జే . ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గర్జకుంట



రామస్వామి కి శనివారంనాడు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో నూతనంగా అందుబాటులోకి వచ్చిన 40 లక్షల ప్రమాద బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకు నందు 2000 రూపాయల బీమాను చెల్లించినట్లు అయితే 40 లక్షల ప్రమాద బీమా అందుతుంది అని అన్నారు. ప్రతి సంవత్సరం 2000 వేల రూపాయలతో రెన్యూవల్ చేసుకోవాలాని తెలిపారు. ప్రతి రోజు 6 రూపాయలతో 40 లక్షల బీమా అందుతుంది అని తెలిపారు. వయస్సు 65 సంవత్సరాల లోపు వారు అందరూ కూడా ఈ బిమాకు అర్హులని తెలిపారు. ఈ బీమా రోడ్డు ప్రమాదం గాని ,కరెంట్ షాక్ వల్ల గాని, వరదల వల్ల గాని భూకంపం వల్ల గాని పాము మరియు తేలు కాటు వల్ల గాని పాలసీదారుల కు మరణం సంభవిస్తే ఆ కుటుంబానికి 40 లక్షల ప్రమాద బీమా అందుతుందని తెలిపారు. అలాగే పూర్తిస్థాయి అంగవైకల్యం సంభవించినా కూడా 40 లక్షల బీమా ఆ కుటుంబానికి చేరుతుందని అన్నారు. వ్యక్తి నిత్యజీవితంలో చాలా రకాల ఖర్చులు చేస్తుంటారు కానీ ఇన్సూరెన్స్ ల వైపు పట్టించుకోరని అన్నారు. ఇలాంటి ఇన్సూరెన్స్ గనుక ఉంటే ఆ కుటుంబానికి భరోసాగ మరియు ధైర్యంగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో ప్రమాదం సంభవిస్తే వచ్చిన ప్రతి ఒక్కరు పరామర్శిస్తారు తప్ప ఆ కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు రారు అని తెలిపారు. కానీ ఇలాంటి ప్రమాద బీమా ఒకటి ఉంటే ఆ కుటుంబానికి పూర్తిస్థాయి భరోసా అందుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు కూడా 2000 రూపాయల ప్రమాద బీమా చెల్లించి ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా ఇవ్వాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్, సి. ఎస్. ఏ చరణ్ కుమార్, ఏ.వో అరుణ్ కుమార్ , బస్వాపూర్ బ్యాంకు మిత్ర శకుంతల యాదగిరి ఉన్నారు.

# “బెట్టింగ్ మాయ” షార్ట్ ఫిలిం విడుదల

### యువత ఆన్లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలి
### సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్

**జగదేవపూర్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**
సమాజంలో యువత ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిపోతు ప్రాణాలు...అప్పుల ఊబిలో చిక్కుకొని ఎన్నో కుటుంబాలు ఆగం అవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భంగా లక్ష్మీ గణపతి ఫిల్మ్స్ సమర్పణలో దర్శక నిర్మాత బీరప్ప రూపొందించిన “బెట్టింగ్ మాయ”షార్ట్ ఫిల్మ్ ను శనివారం మండల కేంద్రం లోని మల్లన్న దేయాలయం వద్ద జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, శైలగిరి హాస్పటల్ యాదగిరి లు విడుదల చేశారు. అంతకు ముందు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ , శైలగిరి ఆస్పటల్ డాక్టర్ యాదగిరి చిత్ర బంధం సభ్యులందరూ మల్లన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలని సూచించారు గ్రామాలలో విద్యార్థులు, యువత ఆన్లైన్ బెట్టింగ్, జూదం, మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బెట్టింగ్ గేమ్స్ ఆడుతూ ...ఉన్నదంతా పోగొట్టుకొని అప్పుల ఊభిలో కూరుకుపోతున్నారు ఆస్తులు తాకట్టు పెట్టి లోన్ యాప్ లలో అధిక వడ్డీకి అప్పులు తీసుకుని అప్పుల లోన్లు ఇచ్చినోళ్ళ వేధింపులు భరించలేక ఆత్మహత్య లు చేసుకుంటున్నారని తెలిపారు. కొడుకులు చేసిన అప్పులు తల్లి తండ్రుల ప్రాణాలను బలి తీసుకుంటున్న సంఘటన లు మారేనా ఇంట్లో ఒక్కరి వ్యసనం...మొత్తం కుటుంబం పాలిట శాపంగా మారుతోంది దాంట్లో భాగంగానే “ బెట్టింగ్ మాయ” షార్ట్ ఫిలిం లో చాలా బాగా అర్థం అయ్యేలే మూవీ సూపించారని చెప్పారు, ఇంతా శాస్త్ర విజ్ఞానం పెరుగుతున్నా ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేదు అని ఆయన అన్నారు. ఈ చిత్రం ద్వారా ప్రజలకు ఆన్లైన్ బెట్టింగ్ వల్ల మంచి అవగాహన కలుగుతుందని సూచించారు. ఇంత శాస్త్ర విజ్ఞానం పెరుగుతున్న ప్రజలను మాత్రం



మార్పు రావడంలేదని ఆయన పేర్కొన్నారు, ఇలాంటివి సమాజంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని షార్ట్ ఫిలిం లు తీయాలని అన్నారు ఇప్పుడు ఇలాంటి అవసరం వచ్చిన మా వంతు సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం దర్శక నిర్మాత బిరప్ప మాట్లాడుతూ ఈ చిత్రానికి సహకరించిన శైల గిరి హాస్పిటల్ డాక్టర్ యాదగిరి మరియు చిత్ర నటులు బండారి బిక్షపతి, శంకరమ్మ, గడ్డం స్వామి,పద్మ,సోని,రమేష్,భాను,లక్ష్మి, మౌనిక ,భరత్,రామచంద్రం, కలీం, అజీమ్, లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అనాథలుగా మారిన గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు

**జగదేవపూర్: ఏప్రిల్19(ప్రజాజ్యోతి)**
తెలంగాణలోని గజ్వేల్ నియోజకవర్గం గత పది సంవత్సరాలు ప్రతిరోజు పత్రికలో ఒక వార్తగా ఉండేది కానీ గత టీఆర్ఎస్ ప్రభుత్వం మారిన తర్వాత ప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. గజ్వేల్ లో గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభ్యులుగా ఎన్నికైనారు గత ప్రభుత్వ పాలనలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టినవి పూర్తి కాలేదు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గజ్వేల్ రింగ్ రోడ్డు పూర్తికాలేదు ఎడ్యుకేషన్ హబ్ లో నిర్మించిన ఆడిటోరియం హాల్ పూర్తికానందున కూలిపోయే పరిస్థితి ఉంది కానీ దాన్ని కూడా గత పాలకులు ప్రారంభించి విడిచిపెట్టినారు అలాగే మాత శిశు సంక్షేమ హాస్పిటల్ ప్రారంభించినప్పటికీ ఎలాంటి పరికరాలు ఇవ్వలేదు .కానీ ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించినారు. ఇందిరాపార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణ పూర్తి కాలేదు. ఇది 2014వ సంవత్సరంలో గజ్వేల్ పేద ప్రజలకు ఇస్తానని కేసీఆర్ గారు బహిరంగ సభలో చేసిన ప్రకటన 5000డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణము చేయలేదు నిర్మాణం చేసిన 1250 ఇప్పటికే అసలైన పేదలకు పంచలేదు అలాగే మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ నిర్మాణంలో ముంపు గ్రామాల ప్రజలకు నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో అనేక సమస్యలు అలానే ఉన్నాయి. గతంలో ఉన్న బస్టాండు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కూలగొట్టి కట్టిన సమీకృత మార్కెట్ ఎంత ప్రయోజనకరంగా ఉందో ప్రస్తుతం చూస్తే అర్థమవుతుంది అలాగే కూల్చిన బస్టాండు నిర్మాణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మాత్రం గత ఎనిమిదేళ్లుగా నిర్మాణం గానందున ప్రజలు వివిధ పార్టీల ప్రతినిధిలో ఎంతో ఇబ్బంది పడుతున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే మన గజ్వేల్ ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యులు కేసీఆర్ ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. వారు నియోజకవర్గ కార్యనిర్వాహక వర్గాన్ని సమావేశపరిచి పై పనులపై సమీక్ష చేసి ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు తేవలసిన అవసరం ఉంది కానీ కేసీఆర్ ప్రజలు తప్పు చేసి మమ్ములను ఓడించినారు. కాబట్టి మీరు అలానే ఉండండి అనే పరిస్థితుల్లో కనిపిస్తున్నారు. ఎన్నికలు జరిగి 15నెలలు అయినప్పటికీ గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉండకపోవటం ఏ మాత్రం మంచిది కాదు వెంటనే కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ ఓటమిని ప్రజలపై నెట్టకుండా వారి యొక్క నియంతృత్వ విధానాలు అనే విషయం అంగీకరిస్తే మంచి దాని కోరుతూ ఇప్పటికైనా ప్రజల మధ్యకు రావాలని కోరుచున్నాను .అలాగే గత పాలకులు చెప్పిన గజ్వేల్ నియోజకవర్గం 50 సంవత్సరాలు అభివృద్ధి జరిగిందని చేసిన ప్రచారం వల్ల గతంలో ఆ పార్టీకి ఉపయోగమైంది తప్ప ప్రస్తుతం ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం కోల్పోయినాము మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలో ఉన్నందున గత ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఏ ప్రభుత్వమైనా ప్రజలు డబ్బు ద్వారానే కార్యక్రమాలు చేస్తాం. కాబట్టి ఆ పనులను పూర్తి చేయాలి. కాంగ్రెస్ పార్టీ



రాష్ట్రంలో అధికారంలో ఉన్న గజ్వేల్లో పూర్తిస్థాయి ప్రోటోకాల్ గల పోస్టు అనగా ఒక రాష్ట్రస్థాయి కమిటీ పోస్టు ఇచ్చి కార్యనిర్వాహక వర్గాన్ని సమీక్షలు జరిపి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చేయాల్సినటువంటి అవసరం ఉంది గత 20 సంవత్సరాల్లో 10 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమం మరో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండటంతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు కలిగి ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకుపోయే నాయకత్వం లోపించింది అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభుత్వం తీసుకొచ్చే ఏ విధమైన పతకమైన నిర్దిష్ట కాల పరిమితి చెప్పినప్పుడు ఆ లోగా పూర్తి చేయాలి. ఉదాహరణకు గత అసెంబ్లీ సమావేశాల్లో వ్యవసాయ శాఖ మాత్యులు మార్చి 31 లోగా 5 ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తానని చెప్పినారు కానీ 4ఎకరాల వరకు ఇచ్చినారు ప్రస్తుతము ఏప్రిల్ 19 ఇప్పటికే 5ఎకరాల వరకు ఇవ్వనందున ప్రజల్లో వ్యతిరేక చర్చ జరిగి ప్రభుత్వానికి చెడ్డ పేరుతో పాటు నమ్మకం పోతుంది ఇప్పుడు ప్రభుత్వం 5 ఎకరాల వారికి ఇచ్చిన ప్రజలలో తప్పుడు చర్చను సరిదిద్దే పరిస్థితి లేదు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఏ పథకాన్ని ప్రారంభించే ముందు అమలు చేయగలిగే తేదీ కన్నా ఎక్కువ చెప్పి తక్కువ సమయంలో చేస్తే బాగుంటుంది లేనిచో చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు ఉంటుంది భారత కమ్యూనిస్టు పార్టీగా గత పాలకులు చేసిన అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మధ్యకు రావాలని అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా వెంటనే అనాథగా మారిన గజ్వేల్ నియోజకవర్గం ప్రజల గొంతు వినిపించే విధంగా ఒక రాష్ట్రస్థాయి చైర్మన్ పోస్టు ఇచ్చి ప్రోటోకాల్ ప్రకారము గజ్వేల్ నియోజకవర్గ కార్యక్రమాలకు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కారంతోపాటు గజ్వేల్ అభివృద్ధికి సహకరించాలని కోరుచున్నాను.

## “బిఆర్ఎస్” పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

### మెదక్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్.

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19.**
భారత్ రాష్ట్ర సమితి రాజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీగా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరంలో విజయవంతంగా



అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు ఎగురవేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రోబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.నాయకులు కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో పని చేయాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.27వ తేదీన జరిగే బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన సూచించారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలి

**అల్లాదుర్గం ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను అందించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ సూచించారు. సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రాజీవ్ యువ వికాస్ ఉపాధి కల్పన పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు మ్యానువల్ గా దరఖాస్తు పత్రాలను ఈనెల 22 లోపు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లింగప్ప తదితరులున్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే

### జిల్లా విద్యాధికారి రాధా కిషన్

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 19:**
ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమేనని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు,మండల కేంద్రమైన శివ్వంపేట లోని జిల్లా పరిషత్తు పాఠశాలలో తెలుగు



పండితులుగా పనిచేస్తున్న పద్మావతి నరసింహ శర్మ పదవీ విరమణ కార్యక్రమం శనివారం నాడు జరిగింది,ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పదవి విరమణ పొందిన నరసింహ శర్మ ఇతరు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవడం గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు,జిల్లాలోని శివ్వంపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల చక్కని ఫలితాలు వస్తున్న విషయాన్ని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గుర్తు చేశారు,మండల విద్యాధికారి కే. బుచ్చానాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సాధక బాధకాలు ప్రతిరోజు తెలుసుకొని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించిన గొప్ప ఉపాధ్యాయులు నరసింహ శర్మ అంటూ ఆయన గుర్తు చేశారు,పది సంవత్సరాలు శివ్వంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చక్కని బోధన అందించారని నరసింహ శర్మను అభినందించారు,తెలుగు పండితులు వామన్ శర్మ మాట్లాడుతూ%ఎ%ఉపాధ్యాయులు పద్మావతి నరసింహ శర్మ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు,వెల్దుర్తి మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ నరసింహ శర్మ ప్రతి ఒక్కరిలో చిన్న పెద్ద అని తేడా లేకుండా కలుపుగోలుగా ఉండేవారిని ఆయన అన్నారు,జిల్లాలోని నరసింహ శర్మ లాంటి ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు, అనంతరం పదవీ విరమణ పొందిన పద్మావతి నరసింహ శర్మను వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలకు చెందిన విద్యార్థులు సహచర ఉపాధ్యాయులు పద్మావతి నరసింహ శర్మను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేసి వీడ్కోలు పలికారు,తండ్రి లాగా ఉండి ఉపాధ్యాయులు నరసింహ శర్మ పదవీ విరమణ పొందడం తో విద్యార్థులు భావిద్వేగానికి లోనయ్యారు మీరు వెళ్లొద్దు అంటూ విలపించిన దృశ్యాలు వేదిక పరిసరాల్లో కనిపించాయి.ఉపాధ్యాయ బృందానికి నరసింహ శర్మ కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం ఉపాధ్యాయులు గంగాల రమేష్,వివిధ పాఠశాల చెందిన ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట మరమ్మతుకు శ్రీకారం చుట్టిన మహేష్ గుప్త

### పబ్బ మహేష్ గుప్తాను అభినందిస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 19:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రం పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు కట్ట వల్ల వాహనదారులు నడిచి వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే,చెరువు కట్ట మరమ్మత్తుకు నోచుకోక వివిధ గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు,ఈ విషయాన్ని శివ్వంపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రముఖ సంఘ సేవకులు పబ్బా మహేష్ గుప్తా దృష్టికి మండలంలోని పిల్లుట్ల రత్నాపూర్ అల్లీపూర్ లింగోజిగూడ కొత్తపేట ప్రజలతోపాటు వివిధ గ్రామాల వివిధ గిరిజన తండాల వాసులు తీసుకురావడం జరిగింది.వారి విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా సుమారు మూడు లక్షల తన సొంత డబ్బులు వెచ్చిస్తూ శనివారం నాడు కట్ట మరమ్మత్తులకు శ్రీకారం చుట్టడం జరిగింది.వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు ప్రజల సమక్షంలో శనివారం నాడు కొబ్బరికాయలు కొట్టి మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు తన బంధువులుగా భావించే వారికి సులువుగా రహదారి ఉండాలని ఈ చెరువు కట్టను బాగు చేయిస్తున్నట్లు ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.అందరూ బాగుండాలి అందులో నేనుండాలి, అనే సంకల్పంతో ఆయా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై. రమణ గౌడ్,ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి,శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్,పార్టీ సీనియర్ నాయకులు ముదగళ్ల లక్ష్మీనరసయ్య,బాసంపల్లి రామా గౌడ్,వంజరి కొండల్, పోచ గౌడ్,ముదగళ్ల సింహం,ముద్ద గళ్ళ రాజు,పంబాల సంతోష్, వరిగంటి రమేష్ గుప్తా,సారా శేఖర్ గౌడ్,తదితరులు ఉన్నారు.



## ఏసుక్రీస్తు చనిపోయి రేపు లేస్తాడు అనే నమ్మకం కలిగించేది

**– రన్ ఫర్ జీసస్.**

**– రన్ ఫర్ జీసస్ కార్యక్రమం అధ్యక్షులు షద్రక్ సుధాకర్**





**మోమిన్ పేట. ఏప్రిల్ 19 ప్రజాశక్తి :** ఏసుక్రీస్తు చనిపోయి రేపు లేస్తాడని నమ్మకము కలిగింప చేసేది ఈ రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం అని షద్రక్ సుధాకర్ అన్నారు. మోమినిపేట మండల కేంద్రంలో శనివారం కస్లాబాద్ చౌరస్తా నుండి మండల కేంద్రంలోని సిలువ గుట్ట వరకు షద్రక్ సుధాకర్ వికారాబాద్ డిఎస్ జాన్ విక్టర్ దబ్బాని వెంకట్ జెండా ఊపిర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా షద్రక్ సుధాకర్ మాట్లాడుతూ కార్యక్రమం విషయంలో అన్ని రకాలుగా ప్రతి పనిలో సహాయం చేసిన వారికి పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మనమందరము కలిసి సువార్త పనిలో ఐక్యమత్యంతో కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ విజయ్ చంటి కాలేబు రత్నం ప్రేమ్ కుమార్ దానియేలు తో పాటు ఆయా గ్రామాల యువజన సంఘాల సభ్యులు చంద్రకాంత్ నర్సింలు సంపత్ పద్మారావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేకల మందపై కుక్కల దాడితో మేకలన్నీ మృత్యువాత



**దోమ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** మేకల మందపై కుక్కలు దాడి చేయడంతో మేకలన్నీ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో చోటుచేసుకుంది. భాదితుడు మోత్కూర్ గ్రామ వాసి జీడి అంజిలయ్య తెలిపిన వివరాల ప్రకారం శనివారం నాడు సుమారు ఉదయం 10 గంటల ప్రాంతంలో తన పొలం దగ్గర ఎవరూ లేని సమయాన షెడ్డు లో ఉన్న 15 నుండి 20 మేకలపై కుక్కలు షెడ్డు లోకి చొరబడి దాడి చేసి కరిచి చంపాయని అంజిలయ్య వాపోయాడు. తను ఉదయం 6 గంటలకు పొలానికి వెళ్ళినప్పుడు బాగానే ఉన్నాయని తర్వాత తను ఉపాధి హామీ కూలీ పనికి వెళ్ళి వచ్చేవరకే ఈ ఘోరం జరిగిందని, సుమారు లక్ష రూపాయల పైగానే తనకు నష్టం జరిగిందని, తనకు మేకలే జీవనాధారంగా ఉండేవని కావున దయచేసి ప్రభుత్వం గానీ, అధికారులు గానీ తనని ఆదుకోవాలని కన్నీరుమున్నీరయ్యాడు.

## వడ్ల కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోండి



**యాలాల్ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం లోని దేవనూరు విశ్వనాథ్ పూర్ యాలాల మండల కేంద్రం సంగం గుడ్డ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాలరెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, అక్బర్ బాబా, బీసీ సెల్ అధ్యక్షుడు అమృతయ్య మైపాల్ డైరెక్టర్ మొగులప్ప దేవనూర్ ఖాసిం ముకుందాపూర్ సాయిలు రాగాపూర్ అమర్నాథ్ రెడ్డి అచ్చుతాపూర్ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి హనుమంతు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి

**– నారాయణఖేడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి**

**– బిజెపి మండల కురుమ దశరథ్....**



**కల్హేర్. 19. ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో మండల కేంద్రమైన బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ దయాకర్ పై కాంగ్రెస్ పార్టీ తక్షణమే చర్యలు తీసుకోవాలి లేకపోతే బయట తీరికబోనివ్వమని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ అన్నారు. పాకిస్తాన్ ప్రేమికుడు అద్దంకి కి ఎమ్మెల్సీ ఇవ్వడం కాంగ్రెస్ చేసిన తప్పు ఇటువంటి వ్యక్తికీ దేశ బహిష్కరణ చేయాలనీ కాంగ్రెస్ పార్టీ కూడా ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేసి పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. ఎటువంటి మచ్చ లేని మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే అద్దంకి దయాకర్‌కి బయట తిరుగనివ్వం అని హెచ్చరించారు. అలాగే మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కూడా ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు ఈ కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధిపై చిత్తశుది లేదని అన్నారు. ఇకనైనా బీజేపీ మీద కానీ నరేంద్ర మోడీ మీద కానీ ఇష్టమొచ్చి నట్లు మాట్లాడితే ఎంతటి వారైనా ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలపై ప్రేమ ఉంటే ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



**చౌడాపూర్ మండల (ప్రజా జోతి)ఏప్రిల్ 19 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి అంగన్వాడి మరికల్ సెక్టార్. 2, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ ఎస్. పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ. పోషణ పక్షం అనేది పోషకాహారం మరియు ఆరోగ్య అవగాహన కోసం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ఇది ప్రధానంగా గర్భిణులు, బాలింతలు మరియు పిల్లల పోషకాహార అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో పోషక విలువలు గల ఆహారం గురించి అవగాహన కల్పించడం, తద్వారా రక్తహీనత వంటి సమస్యలను నివారించడం జరుగుతుంది. పోషణ పక్షం యొక్క ముఖ్య లక్ష్యాలు. పోషకాహారం గురించి అవగాహన కల్పించడం. గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలకు పోషక విలువలు గల ఆహారం గురించి అవగాహన కల్పించడం, తద్వారా వారు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకునేలా ప్రోత్సహించడం. రక్తహీనతను నివారించడం. పోషకాహారం లోపించడం వల్ల వచ్చే రక్తహీనతను నివారించడానికి పోషక విలువలు గల ఆహారాన్ని అందించడం. పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. పిల్లల్లో వయసుకు తగ్గ బరువు, ఎత్తు సమస్యలను అధిగమించేలా పోషకాహారాన్ని అందించడం. తల్లీబిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం. గర్భిణులు మరియు బాలింతలకు అవసరమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా తల్లీబిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం. పోషణ పక్షం ఎలా నిర్వహిస్తారు. అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలకు అవగాహన కల్పించడం. పోషకాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు. పోషకాహారం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం, ఆకుకూరలు, బాలమృతం, గుడ్లు, పండ్లు, చేపలు మరియు సిరిధాన్యాల వంటి పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ప్రోత్సహించడం. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టికాహారం. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం, తద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడేలా చేయడం. పోషణ పక్షం పక్కాగా అమలు చేయడం. పోషణ పక్షం కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించడం, పక్కాగా అమలు చేయడం ద్వారా తల్లీబిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంమై ప్రధాన లక్ష్యం. అలాగే గర్భిణీలకు శ్రీమంతం మరియు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తూ పాఠశాలలో ఉన్న కొంతమంది విద్యార్థులకు పౌష్టిక ఆహారంపై అవగాహన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికల్ సెక్టార్. 2 అంగన్వాడీ టీచర్లు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తయ్య, లక్ష్మి, రేష్మ, ఉపాధ్యాయుల బృందం మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**– జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం – తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత**

**– అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**





**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్ పల్లి లోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్ పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె. దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** గత రెండు రోజుల క్రితం కేపీహెచ్బీ డివిజన్ కు సంబంధించిన ప్రజలు మంచినీరు సరిగా రావడం లేదని నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగని మోటార్లు సహాయంతో నీరు తీసుకుంటున్నా కేసులు పెట్టి మోటార్లు ఎత్తుకుపోతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేశారు. ఈ నేపధ్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి ఒకటవ ఫేస్ రెండవ లైన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద హెచ్ఐజి, ఈడబ్ల్యూఎస్ గృహ సముదాయాల ప్రాంతంలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లారు. స్థానిక ప్రజలు గత పది ఏళ్ల కాలంలో ఇంత నీటి కొరత ఎప్పుడు రాలేదని, అంతేకాకుండా కలుషిత నీరు వచ్చి చేరుతుందని.. మోటర్లు సాయంతో నీరు తీసుకుంటున్న అవి కూడా తీసుకెళ్లిపోయి, అక్రమంగా తమపై కేసులు పెడుతున్నారని, ఇలాగైతే ఏ విధంగా బతికేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటర్ అధికారుల తో మాట్లాడి సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వద్దని, గత పది ఏళ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి నీటి కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నీటి కొరత ఏర్పడుతుందని ఎక్కడి కక్కడ నగరంలో చెరువులను ఎండగట్టి భూగర్భ జలాలు ఇంకిపోయేలా చేశారని, హైదరాబాద్ నగర ప్రాముఖ్యత దిగజారి పోయిందని. అంతేకాకుండా కెపిహెచ్బికి నీటి నిలువ కోసం లక్షల గ్యాలన్లతో నీటి ట్యాంకు నిర్మించామని గతంలో ఎంతో పొదుపుగా నీటిని వాడుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారుమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన విధానం తెలియడం లేదని, దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిన ఎడల ఊరుకునే ప్రసక్తే లేదని, ఏదైనా ఇబ్బంది కలిగించిన నీటి సరఫరా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ మహానగరంలో ఒకప్పుడు బిందెలతో నీటి కోసం యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాటర్ వర్క్స్ అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేసవికాలంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

**– అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** వేసవి కాలంలో రోడ్ల పైన వెళ్లే వాహనదారులకు, బాటసారులకు హన్విత్ మాడ్యులర్ ఫ్యాక్టరీ హోమ్ ఇంటీరియర్స్ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం హన్విత్ మాడ్యులర్ ఫ్యాక్టరీ హోమ్ ఇంటీరియర్స్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వాహనదారులకు మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హన్విత్ ఫ్యాక్టరీ యజమాని సతీష్ గౌడ్ ని మంచి కార్యక్రమం చేస్తున్నారని అభినందించారు. ఎండలో రోడ్డుపై వెళ్లే జనాలకు మజ్జిగ అందించి దాహం తీర్చడం గొప్ప సేవా కార్యక్రమం అని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని చల్లటి బట్టర్ మిల్క్ సేవిస్తూ ఎండ తాకిడి నుండి ఉపశమనం పొందాలని తెలియచేసారు. కార్యక్రమంలో అంజయ్య యాదవ్, నాగేష్ గౌడ్, రవీందర్, నిర్వాహికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**– బిజెపి నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అనుచి వాక్యాలు చేసినందుకుగాను శనివారం మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓబిసి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మీద పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, పట్టాభిరామ్ కిరణ్ కుమార్ రెడ్డి, మన్య సురేష్ ప్రభాకర్ పారానంది నాగులు జె శ్రీను పాపయ్య మన్యం కె ప్రసాద్ జె శీను అప్పారావు, శివ, భాష, అభిషేక్, మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

## 20 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

**– పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు**




**తాండూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** ఈనెల 20 నుండి జరగనున్న పదవ తరగతి, ఇంటర్ మీడియట్ ఓపెన్ పరీక్షలకు ఏర్పాట్లను పరిశీలించేందుకు తాండూర్ తాహశీల్దార్ తారసింగ్, మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ పరిశీలించారు. ఏప్రిల్ 20 నుంచి 26 ఏప్రిల్ 2025 వరకు నిర్వహించేందుకు తాండూర్ పట్టణంలో 4పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నెంబర్ వన్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల (ఉర్దూ మీడియం ), సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అట్టి పరీక్ష కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన ఏర్పాట్లపై పరీక్ష కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మొత్తం విద్యార్థులు 604 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 441 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్, 163 మంది విద్యార్థులు ఓపెన్ టెన్త్ పరీక్షలు రాస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

**–మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలి**

**–వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ కల్వ సుజాత**



**తాండూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ కల్వ సుజాత చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అమ్మ ఆదరణ స్వచ్ఛత సంస్థ నిర్వాహకురాలు సునీత ఎంతమంది మహిళలు స్వయం ఉపాధి పొందడం కోసం అనేక శిక్షణ కేంద్రాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పరిగి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డిసియంఎస్ ఆధ్వర్యంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్నగారి పరుశురాం రెడ్డి శనివారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాబోవు వర్షకాలము లో తొందరగా వర్షాలు ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అలాగే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచనలతో రైతులు నష్టపోకుండా తొందరగా ప్రతి ఊర్లల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయ్యుబ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ, ఎస్టీ సేల్ తౌరియా నాయక్, డైరెక్టర్ రవి, సలీం, చిగురాల్ పల్లి కాంగ్రెస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనక తల గ్రామంలో శనీశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**మోమిన్ పేట్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** శనీశ్వర స్వామిని దర్శించుకుంటే శని పాప దోషాలు పోతుందని వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు శనివారం మోమిన్పేట్ మండల పరిధిలోని వెనక తల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మెతుకు



ఆనంద్ కుటుంబ సభ్యులతో శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనేశ్వర స్వామి దర్శించుకుంటే పాప దోషాలు పరిహారం అవు తాయని అన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాబోయే ఎలక్షన్లకు ఐక్యమ త్యంగా ఉండి పార్టీకి కృషి చేయాలని బిఆర్ఎస్ సత్తా చాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండలంలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ..





**రాయికోడ్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని మండలంలోని అన్ని సంఘాల క్రైస్తవులు, యువకులు ఘనంగా రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు రాయికోడ్ చౌరాస్త నుండి రాయికోడ్ మండల కేంద్రం వరకు ఏసుక్రీస్తు ప్రభువు వారి పునరుద్దానాన్ని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలనే ఏసు క్రీస్తు సందేశాన్ని చాటిచెబుతూ శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాస్టర్లు మరియు క్రైస్తవులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు గీత కార్మికులకు రక్షణ కీట్లు అందచేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్,ఏప్రిల్19,(ప్రజజ్యోతి):**
జగిత్యాల జిల్లాలోని రూరల్ మండలం జాబితా పూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన





తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జాబితా పూర్ గ్రామానికి చెందిన 42 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎక్సైజ్ ఎస్ ఐ లు రాజేందర్,స్వప్న,మేఘమాల, బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి, అంకం సతీష్,నారాయణ రెడ్డి,చెరుకు జాన్,బొమ్మ కంటి లక్ష్మి నారాయణ,తాండ్ర జలంధర్ జగదీశ్వర్, అధికారులు,గౌడ సంఘం నాయకులు గ్రామ,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెల్లవుల్లో పిల్లలు జాగ్రత్త

**ఈత సరదా విషాదంగా మారకూడదు**
**చిన్నచిన్న నిర్లక్ష్యాలు ప్రాణ నష్టానికి దారితీయవచ్చు**
**తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి**
**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల టౌన్, ఎప్రిల్ 19, (ప్రజజ్యోతి)**



వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు , కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

## కొండగట్టు జేఎన్‌టియు నిరవధిక సమ్మె

**జగిత్యాల, ఏప్రిల్ 19, ప్రజజ్యోతి:**
తమ డిమాండ్ల సాధనలో భాగంగా కొండగట్టు జే.ఎన్.టి.యులో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ శనివారం నుంచి సమ్మె కు దిగారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు అసిస్టెంట్స్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు




అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సమ్మెకు దిగారు. జే.ఎన్.టి.యు లో సమ్మె కు దిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని కోరారు. వినూత్న రీతిలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎండలో గొడుగులను చేతబట్టి నిరసన తెలిపారు. గొడుగు ఎండ నుంచి ఎలా రక్షణ కల్పిస్తుందో అలాగే రెగ్యులరైజేషన్ అనేది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కు రక్షణ కల్పిస్తుందని అన్నారు.

## టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్ కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్ ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించడం జరిగింది. ఈ విన్నర్స్




ఆన్లైన్ ఆప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని అదేవిధంగా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా,ఎక్కడినుండయినా క్లాసులు వినొచ్చని తెలిపారు .తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు , టెట్ అభ్యర్థులు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు

**జగిత్యాలటౌన్,ఏప్రిల్19,(ప్రజాజ్యోతి)**
ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఉ



ంటాయని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్లా అమర్నాథ్ రెడ్డి తెలిపారు జగిత్యాల రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలాస లో పనిచేస్తూన్న మొహమ్మద్ సలామెద్దీన్ స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం ) ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా గా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలామెద్దీన్ 29 ఏళ్ల సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని పాఠశాలలో



మౌలిక వసతులు కూడా ఎంతో కృషి చేశారని వారన్నారు సలామెద్దీన్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి మాజీ సర్పంచ్ నందయ్య డీసీఈబీ సెక్రెటరీ మురళీ మోహన్ చారి మండల విద్యాధికారులు గాయత్రి నరేశం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గంగా నరసయ్య టి పి టి ఎఫ్ నాయకులు రమేష్ రామచంద్రం డిటిఎఫ్ నాయకులు నరేందర్ బయలాజికల్ సై న్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్ తిరుపతి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## జగిత్యాల మోతే పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మీడియా సమావేశం

**జగిత్యాల టౌన్,ఏప్రిల్19, ప్రజజ్యోతి:**
నూక పల్లి నర్సింగాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్లు 172 ,183- 192, 193, 194-198 ,421- 428 437 సర్వేనెంబర్ లను గతంలో అర్బన్ హౌసింగ్ కాలనీగా ఏర్పడి చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టారని వాటిని నేడు జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగింది అన్నారు. గతంలో నూక పల్లి అర్బన్ హౌసింగ్



కాలనీని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం లేదా మున్సిపల్ లో కలపకపోవడం వల్ల అభివృద్ధి కాలేదు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందు మంజూరు అయ్యాయి జగిత్యాల నూకపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం గత ప్రభుత్వం లో నిధుల లేమితో ఆలస్యం అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కలిసి విన్నవించగా 32 కోట్లు మంజూరు చేశారు. 18 కోట్లతో మౌలిక వసతులు 14 కోట్లతో నీటి సదుపాయం కల్పించడం జరిగింది. నూక పల్లి నర్సింగాపూర్ పరిసర ప్రాంత సర్వే నెంబర్లు జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపగా గవర్నర్ ఆమోదం తెలిపారని, అసెంబ్లీ లో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ 15 తేదీ ఏప్రిల్ లో రాజపత్రం గెజిట్ రావడం జరిగింది అని అన్నారు. గెజిట్ ద్వారా జగిత్యాల ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి జగిత్యాల మున్సిపల్ ద్వారా నిధులు కేటాయించవచ్చని అవసరమైన సిబ్బందిని ఇతర వతులు ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. అమృత్ స్కీమ్ లో లక్షకు పైన జనాభా ఉన్న పట్టణానికి నిధులు వస్తాయని, జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాలను కలపడం ద్వారా లక్ష పైగా జనాభా ఉన్నారని తద్వారా అమృత్ స్కీం జగిత్యాల పట్టణానికి వర్తించిందని తెలిపారు జగిత్యాల తిప్పన్నపేట రహదారిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పార్లమెంట్ సభ్యులు అరవింద్ గారి దృష్టికి తీసుకెళ్లగా 17 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. రాజకీయాలు సేవ గా భావించి వచ్చానని ప్రభుత్వం ప్రజలకు వారధిగా ఉంటానని, నిరంతరం జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, నాయకులు క్యదాసు నాగయ్య, బాల ముకుందం, పంబాల రాము, డిష్ జగన్, కోరే గంగమల్లు ,కూసరి అనిల్, వీరబత్తిని శీను, క్యదాసు నవీన్, వద్దీ రామ్మోహన్రావు ,అల్లే గంగాసాగర్ ,పిట్ట ధర్మరాజు, దాసరి ప్రవీణ్, కొలగాని సత్యం, సుధాకర్, ప్రభాత్ సింధు ఠాగూర్, సుమన్ రావు, కత్రోజ్ గిరి, రంగు మహేష్ కూతురూశేఖర్, గట్టు రాజు, రవిశంకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాణి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వడ్డేపల్లి రామచందర్‌కు వినతి

**మౌలిక సదుపాయాల లేమి మధ్య అధిక ఫీజుల వసూలు చేస్తున్నారని ఆరోపణ**
**బీజేపీ నేత మొల్మూరి శ్రీనివాస్**

**రామగిరి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో ఉన్న వాణి సెకండరీ పాఠశాల యాజమాన్యం మౌలిక సదుపాయాలను మెరుగుపరచకుండా, విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తోందని బీజేపీ నేత మొల్మూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ అంశంపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌కు వినతిపత్రం అందించి, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల, భూ నిర్వాసిత పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో సింగరేణి సంస్థ నిర్మించిన ఈ పాఠశాల, ప్రైవేట్ ట్రినిటీ సంస్థ చేతుల్లో వ్యాపార కేంద్రంగా మారిందని ఆరోపించారు. “మౌలిక సదుపాయాల విషయంలో లోపాలు ఉన్నాయనీ”, బాలికలకు టాయిలెట్లు, విద్యార్థులకు షెడ్లు, విద్యుత్ దీపాలు, ప్రహరీ గోడ లేవని పేర్కొన్నారు. విద్యార్థులకు మినరల్ వాటర్ అందకపోవడం, ఉపాధ్యాయులకు కనీస వేతనాలు, పీఎఫ్ అందకపోవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. అధికారుల అవినీతిపై ఆరోపణలు చేస్తూ, గత ప్రభుత్వ హయాంలో ట్రినిటీ సంస్థతో జరిగిన ఒప్పందం సింగరేణి సంస్థకు కోట్ల రూపాయల నష్టం తెచ్చిందని తెలిపారు. పాఠశాల నిర్వహణను



తిరిగి సింగరేణి యాజమాన్యం స్వాధీనం చేసుకోవాలని, ఫీజులపై సమీక్ష కమిటీ ఏర్పాటు చేయాలని, సీబీఎస్ఈ సిలబస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి)**
రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని




జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.
ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు.ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చందుర్తి సీఐ జి వెంకటేశ్వర్లు**

**కొనరావుపేట: ఏప్రిల్.19(ప్రజా జ్యోతి)**
రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం రాత్రి కోనరావుపేట మండలంలోని మర్తన పేటలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... అపరిచితుల నుండి వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సాప్ లలో వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాల్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ఏర్పాటు,రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వయంగా పాడే మోసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి(ఏప్రిల్ 19)ప్రజా జ్యోతి :**
జీవనోపాధి కోసం దుబాయికి వెళ్లి అక్కడే ఇటీవల హత్యకు గురైన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ మృతదేహం ప్రభుత్వ విప్-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో శనివారం రోజున స్వగ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ శ్రీనివాస్ మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమ యాత్ర,దహన





సంస్కారాల కార్యక్రమంలో పాల్గొనీ స్వయంగా పాడే మోసి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్నీ శ్రీనివాస్ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఉపాధి కోసం దుబాయ్ వెళ్ళిన శ్రీనివాస్ అక్కడ హత్యకు గురికావడం చాలా బాధాకరమనీ,విషయం తెలుసుకున్న వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో,చీఫ్ సెక్రటరీ తో, సంబంధిత అధికారులతో మాట్లాడి అధికారికంగా ఎంబెస్సీ అధికారులకు ఉత్తరం పంపి శ్రీనివాస్ భౌతికకాయాన్ని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చే ప్రక్రియను త్వరగా పూర్తి చేయడం జరిగిందని ,శ్రీనివాస్ కుటుంబానికి యన్ ఆర్ ఐ పాలసీ కింద 5 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ జాబ్,ఇందిరమ్మ ఇళ్లును మంజూరు చేస్తామని,అదే విధంగా శ్రీనివాస్ దహన సంస్కారాల కొరకు జిల్లా కలెక్టర్ 15 వేల రూపాయలు,వ్యక్తిగతంగా తాను 10 వేల రూపాయలను మొత్తంగా 25 వేల రూపాయలను అందించడం జరిగిందని,భవిష్యత్తులో వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం నగరం 46వ డివిజన్ లో రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ - 19:**
ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరం 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి భోజనం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ



చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.
రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పి.ఎల్లయ్య, లక్ష్మి ఇంట్లో కలెక్టర్ తో కలిసి మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించామని, బీసీ కుల గణన చేసి వారికి రాజ్యాధికారం అందాలని 42% రిజర్వేషన్ కల్పించామని అన్నారు. దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో గిరిజన గురుకుల విద్యార్థుల విజయ దుందుభి

రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:



స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల ఖమ్మం విద్యార్థులు శనివారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారు కళాశాల నుండి మొత్తం 36 మంది విద్యార్థులు పరీక్షలుకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. ఉత్తమ పర్సంటైల్ సాధించిన వారిలో ఎం.ప్రకాష్ రాజ్ 93. 48 పర్సంటైల్ క్యాటగిరి ర్యాంక్ 851 తో కళాశాల మరియు గురుకులం టాపర్ గా నిలిచాడు. ఎం.గణేష్ 86. 02 పర్సంటైల్, బి.సిద్దు 83. 79 పర్సంటైల్ బి.వాసు 83. 36 పర్సంటైల్ ఎం.రాంచరణ్ 82. 16 పర్సంటైల్ తో పాటు 70 పర్సంటైల్ పైగా నలుగురు విద్యార్థులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపి హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై అక్రమ కేసు నమోదుకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఇ.డి ఆఫీస్ ముట్టడించిన యూత్ కాంగ్రెస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

స్థానిక బిజెపి ప్రభుత్వం నియంతల ప్రవర్తిస్తూ ప్రశ్నించే వారిని అణిచివేతకు గురిచేస్తూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై అన్యాయంగా చార్జి సీటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ.డి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా





ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ,అమిత్ షా నియంత పరిపాలన చేస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ పరిపాలన సాగిస్తూ, ప్రశ్నించే గొంతుకలను అనగతొక్కే ప్రయత్నం చేస్తున్నారు అని వారు అన్నారు. ఇది ముమ్మాటికీ అసమర్థ చర్య అని ఇటువంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కాష్టాల క్రాంతి, పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు చాగంటి సందీప్, విజయ్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల కొరకు ఈ నెల 21 నుండి హాల్ టికెట్స్ పొందాలి

### జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జరుగు ప్రవేశ పరీక్షల కొరకు విద్యార్థులు ఈ నెల 21 నుండి http://telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు తెలంగాణా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తల్లి బిడ్డల సంక్షేమమే ఐసిడిఎస్ లక్ష్యం సిడిపిఓ కనకదుర్గ

సత్తుపల్లి ఏప్రిల్19 ప్రజా జ్యోతి

పోషన్ పక్వాడ లో పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని రామనగరంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కనకదుర్గ హాజరయ్యారు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత నివారణ, ఇమ్యూనిజేషన్, బరువు తక్కువగా ఉన్న శ్యామ్ మామ్ పిల్లల గురించి, పిల్లలకు ఒబేసిటీ రాకుండా తీసుకురావాల్సిన జాగ్రత్తల గురించి ఆ సెంటర్లలో అవగాహన కల్పించినారు. ముఖ్యంగా 1000 డేస్ ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీ మొదలుకొని రెండు సంవత్సరాలు వచ్చే అంతవరకు తల్లి బిడ్డ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తక్కువ ఖర్చుతోఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం ఎలా తీసుకోవాలి అని, పర్యావరణం పరిరక్షణ, అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. అనంతరం గంగారం పీహెచ్సీ డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొవటం వలన,తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని, గంగారం పిహెచ్సి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, రెగ్యులర్ గా పరీక్షలు చేయించుకొని కావలసిన మందులు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోషణ పక్వాడపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, అంగన్వాడి టీచర్లు భారతి,సర్వేశ్వరి,సౌభాగ్య, సుజాత,ఆశ వర్కర్, జయమ్మ, గ్రామ పెద్దలు చంద్రశేఖర్,చిన్నారులు, బాలింతలు పాల్గొన్నారు.

# 500 రూపాయల బోనస్ తో పెరిగిన సన్న బియ్యం సాగు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :

దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ,



మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు



కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు. పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు



రఘునాథపాలెం మండలం బూడిదంపాడు -పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడో త్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణం, బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి

రఘునాథపాలెం, ప్రజా జ్యోతి:

రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన



అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కమల రాజశేఖర్

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :

భద్రాచలం లయన్స్ క్లబ్ 2025 - 26 సంవత్సరానికి అధ్యక్షులుగా పి.



కమలా రాజశేఖర్ ని క్లబ్ సభ్యులు శనివారం ఎన్నుకున్నారు. ఈ ఏడాది మే నెల వరకు ప్రస్తుత అధ్యక్షులు రామలింగేశ్వర రావు కొనసాగ నుండగా జూన్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే లయన్ స్టిక్ సంవత్సరానికి కమల రాజశేఖర్ ఎన్నికయ్యారు. భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ రాజశేఖర్ సతీమణి కమలా రాజశేఖర్. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన కమల రాజశేఖర్ సామాజిక సేవలో ముందుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. జీయర్ మఠం నిర్వాహకులుగా శివానంద ఆశ్రమం సభ్యులుగా పని చేస్తూ పట్టణంలోని ఏ సామాజిక కార్యక్రమం జరిగిన ముందుండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. ప్రస్తుత అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు కమల రాజశేఖర్ పేరును ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కమల రాజశేఖర్ మాట్లాడుతూ సభ్యులందరూ తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను తూచా తప్పకుండా అమలు చేసి లయన్స్ క్లబ్ భద్రాచలంకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సభ్యులందరూ ఈరోజు ఎన్నుకున్నట్లుగానే ఏడాది ఎంత తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నేతలు యోగి సూర్యనారాయణ, అలుసుమిల్లి జగదీష్, హరిచంద్ర నాయక్, సీతారాం రెడ్డి, జీఎస్ శంకర్రావు, పరిమి సోమశేఖర్, జక్కం ప్రసాద్, వివేకానంద, నక్క వెంకన్న, కృష్ణ చారి, ఉమామహేశ్వరరావు, సిద్ధారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చిన్ననాటి బడి.. ఓ మధుర జ్ఞాపకం

### విద్యా ప్రమాణాలు మెరుగు పరచడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:

చిన్ననాడు మనం చదివే బడి ఓ మధుర జ్ఞాపకమని, ప్రతి ఒక్కరి







జీవితంలో స్కూల్ డేస్ మరపురానివని, పదేళ్లు చదివే పాఠశాల విద్య ఎన్నో జీవిత పాఠాలను నేర్పుతుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మండలంలో ఇందిరా బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే జారే సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇందిరా బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా రుచికరమైన భోజనం అందిస్తున్నామని, మంచి భోజనం అందించేందుకు నిధులు కూడా పెంచామన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే సమయానికి అవసరమైన మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి డా. ప్రదీప్ కుమార్, ఎంఈఓ ప్రసాద్ , ఆర్ఐ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, పల్లేల రామ లక్ష్మయ్య, దుర్గారావు, నాగకిషోర్, ఫణి పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్

సత్తుపల్లి ఏప్రిల్19(ప్రజా జ్యోతి):

పట్టడం మండలాల్లో గల క్రైస్తవుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7:00 ల నుండి,సత్తుపల్లి పట్టణములో క్రిస్టియన్లు రన్ ఫర్ జీసస్,యేసు కొరకు పరుగు,యేసు తిరిగి లేచెను జయహో అంటూ పరుగులు తీశారు. గుడ్ ఫ్రై డే సందర్భంగా , శుక్రవారం సిలువ వేయబడిన ప్రభువును జ్ఞాపకం చేసుకుంటూ, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సత్తుపల్లి మండల కమిటీ ,




మండల అధ్యక్షులు వరప్రసాద్ అధ్యక్షతన రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్రిస్టియన్లు , సకల మానవుల పాపాలు తుడిచి వేయుటకు , అందరి పాపాలకోసం ప్రాణం పెట్టిన యేసు క్రీస్తు ను కొనియాడుతూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో ఉమెన్ వింగ అధ్యక్షురాలు బి. నిర్మల దేవి , కాంగ్రెస్ నాయకులు పింగలి సామెల్ , రాష్ట్ర మీడియా వింగ్ అధ్యక్షులు కనకపూడి నాగార్జున,పెనుబల్లి, వెంసురు మండల అధ్యక్షులు,వరప్రసాద్, రాబర్ట్ నోబెల్,సంసన్ యాకోబు,రవి కిరణ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్, వెనుపలు, దేవాసాహయం, విజయ్ కుమార్,జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు, క్రైస్తవులు,పాస్టర్లు పాల్గొన్నారు.

## వైన్ షాపులో చోరీ..

టేకులపల్లి,ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పల్లవి వైన్స్ షాప్ నెంబర్ 1 లో శుక్రవారం రాత్రి చోరీకి గురైన ఘటన మండలంలో





చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి యధావిధిగా కలెక్షన్ మొత్తం యజమానులు తీసుకువెళ్లారు. వైన్స్ కు తాళాలు తీసి శనివారం ఉదయం తిరిగి షాప్ ఓపెన్ చేయగా ఐరన్ కిటికీ అమర్చిన స్క్రూలను తీసి కిటికీ అద్దం పగలగొట్టి టవర్ బోల్టు తీసి చోరీ చేశారని పోలీసులు తెలిపారు. షాప్ కౌంటర్ లో ఉన్నటువంటి 20వేల రూపాయల నగదును, మద్యం బాటిళ్లను దుండగులు అపహరించుకు పోయినట్లు పోలీసులు తెలిపారు. షాప్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై అలకుంట రాజేందర్ వైన్ షాపును క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్లూస్ టీం సహాయం తీసుకుని ఆధారాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ మంత్రి పువ్వాడను కలిసిన రావులపల్లి

భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :

ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఆయన నివాసంలో పువ్వాడకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.



# భూ భారతి చట్టం నిజంగా రైతులకు చుట్టం

## నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి

నల్గొండ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): భూ భారతి చట్టం నిజంగా రైతులకు చుట్టమని ధరణి వల్ల రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించే నిమిత్తం రాష్ట్ర ఈ ఆన్లైన్ రికార్డర్ శాశ్వతంగా పనికొస్తుంది తెలిపారు. భూములను సర్వే చేసేందుకు గతంలో ఆప్పీలు పద్ధతి ఉండేది కాదని, ఇప్పుడు భూ భారతిలో ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాక





నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ భూభారతి చట్టం (భూముల హక్కుల రికార్డు -2025) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు ధరణి స్థానంలో భూభారతి వంటి మంచి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, రైతులందరూ భూభారతి చట్టాన్ని పెద్ద మనసుతో స్వీకరించాలని, ఈ చట్టం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ధరణిలో ఉన్న సమస్యలన్నీటికి పరిష్కారం భూ భారతి ద్వారా లభిస్తుందన్నారు. అధికారులు భూ భారతి చట్టంపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతిని అమలు చేయడం జరిగిందని, అందులో మొట్టమొదటి మండలం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ అని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు మంచి అవకాశం కలిగిందని, రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడంలో తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూ భారతి లో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని, భూములకు హద్దులను నిర్ణయించేందుకు సర్వేయర్ల ద్వారా జియో కో-ఆర్డినేట్ ఏర్పాటు చేసే వెసులుబాటు చట్టంలో ఉ ందని, భూ భారతిలో భూములకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్ రికార్డు చేయడం జరుగుతుందని, రైతులు, అధికారులు తహశీల్దార్లు చాలా ఇబ్బందులు పడేవారని, భూ భారతి ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్ పద్ధతిని తీసుకురానున్నదని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో మాదిరి భూముల సమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, గతంలో ధరణిలో సాంకేతిక సమస్యలు, సర్వర్ డౌన్ సమస్యలు ఉండేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ధరణిలో 4000 కు పైగా కోర్రి టేబుల్స్ ఉ ండేవని, ఇప్పుడు భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 2020 అక్టోబర్ వరకు ఉన్న సాదా బైనామాల పై చట్టంపై అన్ని విభాగాలు, నియమ, నిబంధనలను పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ బ్ అమిత్ మాట్లాడుతూ ధరణి ద్వారా ప్రజలకు మేలు చేసే అవకాశం అధికారులకు కూడా ఉండేది కాదని, అలాంటిది భూ భారతి వల్ల రైతులకు మేలు చేసేందుకు వెసులపాటు ఉందని అన్నారు. చట్టం లోని ముఖ్యమైన అంశాలను ఆయన రైతులకు వివరించారు .విభాగాలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మాజీ జడ్పిటిసి కృష్ణారెడ్డి, మాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు భూ భారతి చట్టం పై మాట్లాడారు. పెద్ద ఊర తహసీల్దార్ శ్రీనివాస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరించారు.

# ఆహారంలో కూరగాయల, చిరు ధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన

నిడమానూరు, ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి): పోషణ పక్షంలో భాగంగా ఇండ్లకోటయ్యగూడెం గ్రామ పంచాయతీ పరిధి మారుతీవారిగూడెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిడమానూరు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ హాజరైయ్యారు. ఈసంద ర్భంగా ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ 1000 డేస్ ప్రాముఖ్యత మనం తినే ఆహారంలో కూరగాయల ప్రాముఖ్యత ,చిరు ధాన్యాల ప్రాముఖ్యత ,పరిశుభ్రత లపై





గురించి వివరించారు. అనంతరం పోషణ పక్షంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం , అన్న ప్రసన్న కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి లావూరి వెంకన్న , ఐసిడిఎస్ సూపెర్వైజర్ ఫరీదా బేగం , పాఠశాల ఉపాధ్యాయుడు సోమయ్య , కృష్ణ మోహన్ , పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ ,ఏఎస్ఎం సుచిత్ర , అంగన్వాడీ టీచర్స్ జ్యోతి ,అనంత లక్ష్మి, ఆశ రజిని ,ఆయమ్మ లింగమ్మ,, గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం నాడు కురిసిన అకాల భారీ వడగండ్ల వర్షానికి పల్లగుట్ట గుట్ట వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గర వరి



ధాన్యం తడిసి కొట్టుకుపోవడతో శనివారం బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించి తడిసి ముద్దైన ధాన్యాన్ని పరిశీలించనైనది.అనంతరము మాట్లాడుతూ రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి కొరతతో సగం ఎండిపోగా,మిగిలిన వరి ధాన్యం వర్షం రూపంలో నష్టపోయామని రైతులు వాపోతున్నారు.రైతులకు రైతుబందు,రుణ మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అన్నివిధాలా మోసం చేసిన ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.రైతులకు సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం,పాలక వర్గం విఫలం చెందింది అభిప్రాయ పడింది.ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం,నాయకులు నాతి శ్రీనివాస్,పిట్టల స్వామి,కొలను యాదిరెడ్డి,పైల్ల రఘుమారెడ్డి, మంకాల భూపాల్,ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,దండ వెంకటేష్ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శైలం మల్లికార్జున స్వామికి బీఆర్ఎస్ నాయకుల మొక్కులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ ఎస్ పార్టీ సభ విజయవంతం కావాలని



మల్కాజిగిరికి చెందిన 139 డివిజన్ నాయకులు శ్రీశైలం దేవస్థానంలో మల్లికార్జున స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవస్థాన సన్నిధిలో పార్టీ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్న యాదవ్, నవీన్ కుమార్ యాదవ్, కవిత, శ్రీదర్ మేరు, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ పరీక్షలో గురుకుల విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి..

పాఠశాలల చరిత్రలోనే తొలిసారి ఇంత మంది ఎంపికయ్యారని ఆమె పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రైవేటు కోచింగ్ సంస్థలకు ధీటుగా తమ విద్యార్థులకు జేఈఈ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జేఈఈ 2025 మెయిన్స్లో జనవరి, ఏప్రిల్ లో రెండు విడతల్లో జరిగిన పరీక్షల్లో 90 ఆపై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు 40మంది, 80 ఆపై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు 164 మంది ఉన్నారని వివరించారు. గౌలిదొడ్డి బాలుర కళాశాలకు చెందిన ఆర్.మణి దీప్ 99.03, కె. చరణ్ తేజ్ 98.30, రామ్ చరణ్ తేజ 98.08, అలాగే బాలికల కళాశాల విద్యార్థినిలు బి.తేజస్విని 98.27, షేక్ పేట గురుకులానికి చెందిన టి. అభ్రయాం 97.87, నల్గొండ జిల్లా జీవీ గూడెం కళాశాలకు చెందిన కె.కీర్తన 96 .71 పర్సెంటైల్లను సాధించి ముందంజలో ఉన్నారని గురుకులాల కార్యదర్శి వివరించారు.ర్యాంకులు సాధించిన వారిలో నిరుపేద దళిత, రోజు కూలి, పారిశుధ్య కార్మికులు, దినసరి కూలీలకు చెందిన పిల్లలే ఉండడం మరో విశేషం. ఈ సందర్భంగా విజయాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అందుకు కృషి చేసిన సిబ్బందిని, సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి ప్రత్యేకంగా అభినందించారు. శు క్రవారం అర్ధరాత్రి విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్- 80.383, ఓబీసీ-79.431, ఎస్సీ-61.15, ఎస్టీ-47.90 పర్సంటైల్ స్కోర్ను కటాఫ్గా నిర్ణయించారు. ఈ స్కోర్కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందిన వారికి మాత్రమే మే 18వ తేదీన నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష రాసేందుకు అర్హత లభిస్తుంది.

# భూ భారతి చట్టంపై విస్తృత ప్రచారం చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్19(ప్రజాజ్యోతి): భూ భారతి చట్టంపై రైతులు,ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన



అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి(రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై రైతులకు,ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు అవగహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆధార్ కార్డు లాగానే భూమికి భూధార్ సంఖ్యను కేటాయిస్తారని,సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు.పేర్లు,సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడినా గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశముందని,తహశీల్దార్ నిర్ణయంపై రెవెన్యూ అధికారిపై ,రెవెన్యూ అధికారి నిర్ణయంపై కలెక్టర్,కలెక్టర్ నిర్ణయంపై ట్రిబ్యునల్ వద్ద అప్పీలు చేసుకోవచ్చన్నారు.కొత్త చట్టంపై అవగాహన కల్పించడంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశామని, ఏదైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉంటారని కలెక్టర్ స్పష్టం చేశారు.2020 సంవత్సరంలో స్వీకరించిన సాదా బైనామాల దరఖాస్తులను ఆర్డీవో పరిధిలోనే 90 రోజుల్లోనే పరిస్కారం అయ్యేవిధంగా కృషి చేస్తారని,అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్,స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు.అట్టి వాటిని రికార్డులలో నమోదు చేసి





పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు.వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ,పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్,ఆర్డీఓ మన్నే ప్రభాకర్,తహశీల్దార్ శ్రీనివాస్ రావు, పలువురు ప్రజా ప్రతినిధులు,రైతులు తదిరతులు పాల్గొన్నారు.

# పాఠశాలను తీర్చిదిద్దిన స్రవంతి నవీన్ గుప్తాను అభినందించిన కలెక్టర్

## మోడల్ స్కూల్ కు దీటుగా ప్రాథమిక పాఠశాల అంటూ కితాబు ఇచ్చిన కలెక్టర్

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 19: మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలకు నిధులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు వదిలివేసి వెళ్లిపోయారు దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఉపాధ్యాయుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సహృదయంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకు అతీతంగా పాఠశాల మరమ్మత్తుకు నేనున్నానంటూ ముందుకు వచ్చి దాదాపు తొమ్మిది లక్షల వరకు తన సొంత డబ్బు లు ఖర్చు చేసి పాఠశాల మరమ్మతులో భాగంగా పాఠశాలకు డోర్లు,కిటికీలు,ఫ్యాన్లు,గ్రీన్ బోర్డ్స్,నీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్,పాఠశాల ఆవరణలో చిన్నారులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు పిల్లలకు



విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాల పిల్లల పెయింటింగ్ మొదలగు వాటిని పిల్లలకు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసింది,శనివారం నాడు శివ్వంపేటలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్రవంతి నవీన్ గుప్త మరమ్మతులు చేయించి ఉ పాధ్యాయులు పిల్లలకు అప్పగించిన ప్రాథమిక పాఠశాలను సందర్శించి స్రవంతి నవీన్ గుప్తాను ప్రత్యేకంగా అభినందించారు మోడల్ పాఠశాలలగా మార్చడం పట్ల నవీన్ గుప్తా పనితీరు స్పష్టంగా కనిపిస్తుంది అని కలెక్టర్ అభినందించారు,ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ స్రవంతి నవీన్ గుప్తాను ప్రత్యేకంగా అభినందిస్తూ ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ నగేష్,ఆర్డీవో,ఎమ్మార్వో కమలాద్రి,డిప్యూటీ ఎమ్మార్వో షఫీద్దీన్,ఎంపీడీవో నాగేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వ్యవసాయ అధికారులు లావణ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు,మాధవ రెడ్డి,సుధీర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ దావూద్,వేణుగోపాల్ రెడ్డి,వారాల గణేష్,ప్రభులింగం గౌడ్,అరుణ్ కుమార్,కములయ్య గారి వెంకటేష్,ఈసారపు రాజుగౌడ్,శ్రీనివాస్ గౌడ్,సద్దాం, కమ్మరి ఆచారి, ఆంజనేయులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరింలో జాప్యం తగదు

## -పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)



రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా మ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు.



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కైంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్(జెమినీ నాగరాజు), కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ),కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త), ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మాచారి (తెలుగు ప్రభ),సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ),కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్(టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వర రావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం తదితరులు ఎన్నికయ్యారు.

# ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

ఏప్రిల్ 22వ తేదీ పరీక్షా ఫలితాలు విడుదల చేయనున్నారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలు విడుదల చేయనున్నారు. దీనికి మీరు హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు. అధికారిక వెబ్సైటులోని హెూం పేజీలో 'టీఎస్ ఇంటర్మీడియట్ రిజల్ట్స్ 2025' లింక్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత మొదటి సంవత్సరం లేదా రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్ష ఫలితాలు అనే లింక్ ఉంటుంది. అది జనరల్ /ఒకేషనల్ అని ఎంపిక చేసుకోవాలి. టీఎస్ ఇంటర్ రిజల్ట్ విండో ఓపెన్ అవుతుంది. మీ హాల్ టికెట్ నెంబర్ పుట్టిన తేదీ ఆధారంగా పరీక్ష ఫలితాలను పొందవచ్చు. తెలంగాణ ఇంటర్ పరీక్షలకు 9.96 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఎగ్జామ్స్ మార్చి 5వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించారు. రెండో సంవత్సరం పరీక్షలు మార్చి 6 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక 2024లో ఏప్రిల్ 24వ తేదీ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. 2023లో మే 9, 2022లో జూన్ 28 తేదీల్లో పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. అయితే ఇంటర్ పరీక్షల పాస్ అవ్వడానికి ప్రతి సబ్జెక్టులో 35% మార్కులు స్కోర్ చేసి ఉండాలి. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రాసే అవకాశం కూడా కల్పిస్తారు. పరీక్ష ఫలితాలు విడుదలైన తర్వాత సప్లిమెంటరీ ఎగ్జామ్ తేదీలు కూడా ప్రకటించే అవకాశం ఉంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967